సూర్య 18వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 21 ఫిబ్రవరి 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 121

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం బ.అష్టమి ఉ.8.20, అనూరాధ మ.12.46, వర్జ్యం సా.6.46 నుంచి 8.29 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.51 నుంచి 09.36 వరకు తిరిగి మ.12.37 నుంచి 1.22 వరకు

## ఢిల్లీ 9వ ముఖ్యమంత్రిగా
# రేఖా గుప్తా ప్రమాణం

- సీఎంతోపాటు.. ఆరుగురు మంత్రులుగా ప్రమాణం
- ప్రధాని మోదీ, సహ బీజేపీ, ఎన్డీఏ ప్రముఖులు హాజరు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు అరుదైన గౌరవం



6 లో

# రైతులను ఆదుకుంటాం

- మిర్చి ధర పతనంపై కేంద్రమంత్రితో మాట్లాడా...
- అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గడంతోనే ధర పతనం
- పోలవరం పురోగతి, కేంద్రసాయంపై జలశక్తి మంత్రితో చర్చించాం
- పోలవరం నీళ్లు బనకచర్లకు తీసుకెళ్లేందుకు కేంద్రసాయం కోరాం
- వృధాగా సముద్రంలోకి పోయే నీటినే మేం ఉపయోగించుకుంటున్నాం
- ఢిల్లీలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ఢిల్లీ సీఎం ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న ఏపీ సీఎం

మిర్చి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ధర పతనంపై కేంద్రంతో మాట్లాడాం. ఎప్పుడూ లేని విధంగా ఈ సారి రేట్లు పడిపోయాయి. గతంలో అంతర్జాతీయ మార్కెట్ బాగుండటంతో రైతులకు మంచి ధర వచ్చిందన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గడంతో ధరలు పడిపోయాయి. మిర్చి రైతుల సమస్యలను కేంద్రమంత్రి శివరాజ్సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లాం. కేంద్రమంత్రి పర్యటనలో ఉన్నందున వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల సమస్యలను వివరించాం.




7 లో



## ఓడిపోయుంటే నా జీవితం దుర్లభమయ్యేది

- తన విజయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు
- గత ప్రభుత్వం తనతో అత్యంత దారుణంగా వ్యవహరించిందని ఆరోణలు
- భారత్‌లో ఎవరెవర్నో గెలిపించేందుకు బైడెన్ యత్నం
- నాపై హష్ మనీ కేసుతో సహా పలు క్రిమినల్, సివిల్ కేసులు పెట్టారు

6 లో

## భారత ఎన్నికల్లో అమెరికా జోక్యం?

- 21 మిలియన్ డాలర్ల ఫండ్ ఎవరికి ఇచ్చారు?
- డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యల వెనుక అంతరార్థమేమిటి?

భారత ఎన్నికల్లో మరెవరినో గెలిపించే ప్రయత్నం చేశారా? భారత ఎన్నికల్లో జోక్యం చేసుకోవాలని చూశారా? అంటూ అమెరికా మాజీ అధ్యక్షుడు జోబైడెన్పై ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండియాకు 21 మిలియన్ డాలర్ల ఫండ్ అమెరికా ఎందుకు ఇవ్వాలంటూ ప్రశ్నించారు.



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## కోర్టుకు హాజరైన
# సీఎం రేవంత్ రెడ్డి



3 లో

సీఎం రేవంత్ రెడ్డి నాంపల్లిలోని కోర్టుకు హాజరయ్యారు. ఎన్నికల ప్రచారంలో ఆయన చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో పలు కేసులు సీఎం రేవంత్ రెడ్డిపై నమోదయ్యాయి. దాంతో గురువారం నాంపల్లి కోర్టుకు సీఎం రేవంత్ హాజరయ్యారు. సీఎం వస్తున్న నేపథ్యంలో ఆ ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

## పాఠశాలల సమగ్ర అభివృద్ధిలో
# పూర్వవిద్యార్థుల భాగస్వామ్యం

- ఉపాధ్యాయులకు ప్రస్తుతమున్న 45 యాప్‌ల స్థానంలో ఒకటే యాప్
- పెద్ద పాఠశాలల్లో ఎస్టేట్ మేనేజర్స్ వ్యవస్థ!
- పాఠశాల విద్యాశాఖకు సంబంధించి ఒకటే డ్యాష్ బోర్డ్!
- పాఠశాల విద్య, సమగ్ర శిక్షపై సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశాలు

ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ బ్లూ ప్రింట్‌లో పూర్వ విద్యార్థిసంఘాలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని కాంక్షించే వారిని స్కూల్ మెంటార్లుగా వినియోగించుకునే వ్యవస్థను రూపొందించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో పాఠశాల విద్య, సమగ్ర శిక్షపై మంత్రి సమీక్ష నిర్వహించారు.



2 లో

## లింగమూర్తి హత్యపై
# ప్రభుత్వం సీరియస్


- అనేక కోణాల్లో పోలీసుల దర్యాప్తు
- భూపాలపల్లి జిల్లా కేంద్రంలో హత్యకు గురైన మాజీ కౌన్సిలర్ భర్త రాజలింగమూర్తి
- సిఐడి విచారణకు ఆదేశించేందుకు అవకాశం



3 లో

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం హత్యకు గురైన మాజీ కౌన్సిలర్ భర్త రాజలింగమూర్తి హత్య కేసులో పోలీసులు కీలక పురోగతిని సాధించారు.

## అంతా ఇంతే!




ఇంటి నుంచి వెళ్తున్న వారంతా సీఎంలు కాలేరు

## ఇంకెన్నాళ్లు పాలకుల
# కుట్రలు



- రాజకీయంగా, సామాజికంగా, విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీల అణిచివేత
- ఏ వర్గాలకూ లేని ఆంక్షలు బీసీలకే ఎందుకు బీసీల అభివృద్ధికి ఎందుకు ఆటంకాలు
- పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి ఆమోదింపజేయాలి
- బీసీలకు చట్ట సభల్లో 50% రిజర్వేషన్లు కల్పించాలి
- దేశ వ్యాప్తంగా ఉద్యమించేందుకు సిద్ధమవుతున్న బీసీలు

3 లో

# పవన్‌కు ప్రధాని ప్రశంసలు

- పవన్ జీ.. మీ మీద చాలా బాధ్యతలున్నాయి..!!'
- ఏపీ డిప్యూటీ సీఎంతో ప్రధాని మోదీ ఆసక్తికర సరదా సంభాషణ
- ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారంలో స్పెషల్ అట్రాక్షన్‌గా జనసేనాని
- ఏపీలో ఎన్డీయే కూటమి పాలన సమన్వయంతో ముందుకెళ్తుంది
- జగన్.. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు : పవన్ కళ్యాణ్



2 లో

దేశ రాజధాని హస్తినలో ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల కీలక నేతలు హాజరయ్యారు.

## అవినీతిని ప్రశ్నిస్తే
# చంపేస్తారా?

హరీష్ రావు, కేసీఆర్ పై విరుచుకుపడ్డ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. భూపాలపల్లి రాజలింగమూర్తి హత్య కేసును కాంగ్రెస్ సీరియస్గా తీసుకుంది. ఈ హత్య కేసుపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బీఆర్ఎస్ నేత హరీష్ రావుపై ధ్వజమెత్తారు.



3 లో



# గవర్నర్‌తో అచార్య యార్లగడ్డ భేటీ

● ప్రతిభకు పట్టం కట్టిన ఉపకులపతుల నియామకమన్న వైఎల్పీ
● రాష్ట్రంలో హిందీ ప్రచారం, సాహిత్య సృజనలను గురించి వివరణ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మాననీయ సయ్యద్ అబ్దుల్ నజీర్ ను రాజ్య సభ పూర్వ సభ్యులు, విశ్వ హిందీపరిషత్తు జాతీయ అధ్యక్షులు, పద్మభూషణ్ అచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసారు. గురువారం విజయవాడ రాజ్ భవన్ లో జరిగిన భేటీ సందర్భంగా యార్లగడ్డ తాజాగా రచించిన అక్కినేని కా విరాట్ వ్యక్తిత్వ హిందీ, డోనాల్డ్ ట్రంప్ అంగ్ల పుస్తకాలను గవర్నర్ కు బహుకరించారు. అక్కినేని కా విరాట్ వ్యక్తిత్వ పుస్తకాన్ని ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ అవిష్కరించిన విషయం విదితమే. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల ఉపకులపతుల నియామకంలో రాష్ట్ర పభుత్వం అనుసరించిన విధానం అభినందనీయమని, కులపతి హోదాలో గవర్నర్ అమలు చేసిన తీరు అందరి ప్రశంసలు అందుకుందని గవర్నర్ నజీర్ కు వివరించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతిభకు పట్టం కడుతూ ఉప కులపతుల నియామకం జరిగిందన్నారు. విశ్వవిద్యాలయాను ప్రక్షాళన చేసే దిశగా ప్రతిభకు పట్టం కట్టారని ప్రశంసించారు. వివిధ విశ్వవిద్యలయాలు, ప్రత్యేకించి ఆంధ్రా విశ్వవిద్యాలయంలో నెలకొన్న క్రమ శిక్షణా రాహిత్యంపై దృష్టి సారించాలని యార్లగడ్డ గవర్నర్ కు విన్నవించారు. రాష్ట్రంలో హిందీ ప్రచారం, సాహిత్య సృజనల వికాసాన్ని వివరిస్తూ అలూరు భైరాగి, అచార్య ఆదేశ్వరరావుల కవితలను వైఎల్పి వినిపించారు. ఆంధ్రప్రదేశ్ కు సర్ అర్ధర్ కాటన్ అందించిన సేవలు సైతం వీరి మధ్య చర్చకు వచ్చాయి.

# పవన్‌కు ప్రధాని మోడీ ప్రశంసలు

● పవన్ జీ.. మీ మీద చాలా బాధ్యతలున్నాయి..!!' ● ఏపీ డిప్యూటీ సీఎంతో ప్రధాని మోడీ ఆసక్తికర సరదా సంభాషణ ● ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారంలో స్పెషల్ అట్రాక్షన్ గా 'జనసేనాని' ● ఏపీలో ఎన్డీయే కూటమి పాలన సమన్వయంతో ముందుకెళ్తుంది ● జగన్.. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు : పవన్ కళ్యాణ్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : దేశ రాజధాని హస్తినలో ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల కీలక నేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ దీక్షలో ఉండటంతో ప్రత్యేక దుస్తులతో ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎట్రాక్షన్ గా కనిపించారు.
ప్రధాని మోదీ వేదికపైకి రాగానే అక్కడున్న నేతలను పలకరించారు. తొలుత గోవా సీఎం ప్రమోద్ సావంత్, ఆ తరువాత మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్కు నమస్కరిస్తూ ముందుకు సాగిన మోదీ, ఆ తర్వాత మహారాష్ట్ర మరో డిప్యూటీ సీఎం ఏక్నాథ్ షిండేను పలకరించారు. ఆ తర్వాత ఫడ్నవీస్తో పాటు మిగతా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు నమస్కరించుకుంటూ ముందుకుసాగిన మోదీ.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కనిపించగానే ఒక్కనిమిషం పాటు అలా ఆగిపోయారు. పవన్ వస్త్రాదారణ చూసిన మోదీ నవ్వుతూ 'హిమాలయాలకు వెళ్లామనుకుంటున్నావా పవన్ జీ..' అంటూ చమత్కరించారు. మోదీ మాటలకు నవ్విన పవన్ కళ్యాణ్ అలా ఏమి లేదంటూ సమాధానమిచ్చారు. వెంటనే 'మీ ముందు చాలా బాధ్యతలు ఉన్నాయి.. వాటిని చూసుకోండి..' అంటూ మోదీ పవన్ కళ్యాణ్ చేతిలో చేయి వేసి పలకరించారు. వేదికపై ఉన్నవారందరికి నమస్కరిస్తూ ముందుకుసాగిన మోదీ పవన్ వద్ద కొద్దిసేపు ఆగి.. ప్రత్యేకంగా మాట్లాడటంపై జాతీయ మీడియాలో ప్రాధాన్యత సంతరించుకుంది. పవన్పై మోదీ మరోసారి తన అభిమానాన్ని చూపించారంటూ.. దేశవ్యాప్తంగా నెటిజన్లు ఆసక్తికర చర్చ చేశారు.

**ప్రత్యేకంగా పవన్:**

వేదికపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన వస్త్రధారణ చూసి ప్రధాని మోదీ సైతం ఆశ్చర్యపోయినట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం కోసం మాట్లాడుతున్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు జనసేన పోరాడుతుందని ప్రకటించారు. దేశ వ్యాప్తంగా హిందూ ఆలయాల పరిరక్షణ కోసం ప్రత్యేక సనాతన బోర్డు ఏర్పాటుచేయాలనే డిమాండ్ను పవన్ వినిపిస్తున్నారు. దీంతో పవన్ కళ్యాణ్ పేరు దేశవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. సినీ నటుడిగా దేశవ్యాప్తంగా ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్న పవన్ కళ్యాణ్.. రాజకీయంగానూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. తాజాగా ఢిల్లీ సీఎం రేఖాగుప్తా ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పవన్ అందరి దృష్టిని ఆకర్షించారు. ముఖ్యంగా ప్రధాని మోదీ పవన్ కళ్యాణ్ చేతుల్లో చేతులు కలిపి ప్రత్యేకంగా ముచ్చటించడం జాతీయ మీడియాలో ప్రాధాన్యత సంతరించుకుంది.

**ఏపీ అభివృద్ధికి సమన్వయంతో పనిచేస్తున్నాం:**

ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకార కార్యక్రమం సందర్భంగా హస్తినకు వెళ్లిన పవన్.. అక్కడి జాతీయ మీడియాతో పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఎన్డీఏ సమావేశాలకు హాజరవ్వని సందర్భంపై జాతీయ మీడియా అడిగిన ప్రశ్నకు పవన్ కళ్యాణ్ స్పందిస్తూ... ఏపీలో సమన్వయంతోనే కలిసి ముందుకు వెళుతున్నామన్నారు. ఇందులో ఎలాంటి సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు. వెన్ను నొప్పి కారణంగానే ఏపీలో కొన్ని సమావేశాలకు హాజరు కాలేకపోయానని.. ఇప్పటికీ వెన్న నొప్పి తీవ్రంగా బాధిస్తోందని తెలిపారు.
కేవలం ఎన్డీయే బలమే కాదు.. ప్రధాని మోడీ నేతృత్వంలోని ఎన్డీయే ద్వారా దేశాన్ని బలోపేతం చేయడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. ఢిల్లీ విజయం 27 ఏళ్ల తర్వాత సాధించిన చారిత్రాత్మకం. ప్రధాని మోడీకి, ఢిల్లీ సీఎంకు ఆల్ ది బెస్ట్ అని పవన్ కళ్యాణ్ అన్నారు. పర్యావరణ, అటవీ శాఖలు తనకు చాలా ఇష్టమైన శాఖలు అని తెలిపారు. తనకిచ్చిన శాఖలను నిబద్ధతతో నిర్వహిస్తున్నానని తెలిపారు.
జగన్ ఏపీని అప్పులకుప్పగా మార్చాడు ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తుందన్నారు. వైఎస్ జగన్.. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాడని, ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నామని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులపై కేంద్రమంత్రులతో భేటీ
ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిజీబిజీగా గడిపారు. గురువారం ఉదయం కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో ఆయన విడిగా భేటీ అయ్యారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి మరోమారు భేటీ అయ్యారు. ఇటీవల కేంద్ర బడ్జెట్ లో పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ. 12 వేల కోట్లు కేటాయించింది. ఈ నిధుల విడుదలపై కేంద్ర మంత్రితో వీరు చర్చించారు. పోలవరం కుడి, ఎడమ కాలువలను 17,500 క్యూసెక్కుల నీటి తరలింపు సామర్థ్యంతో నిర్మించేందుకు అవసరమైన ఆర్థిక సాయంపై కూడా చర్చ జరిపారు.

## కేంద్ర మంత్రి పాటిల్‌తో చంద్రబాబు, పవన్ భేటి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : , ఢిల్లీ ప్రర్యటనలో ఉన్న ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లె కేంద్ర జల్ శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్‌తో నేటి ఉద్యం భేటి అయ్యారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో పోలవరానికి రూ.12 వేల కోట్లు కేటాయించగా.. నిధులు విడుదలపై కేంద్రమంత్రితో చర్చించారు. అలాగే పోలవరం కుడి, ఎడమ కాలువలను 17,500 క్యూసెక్కుల నీటి తరలింపు సామర్థ్యంతో నిర్మించేందుకు అవసరమైన ఆర్థిక సహాయంపైనా విజ్ఞప్తి చేశారు. అలాగే బనకచర్ల సాగునీటి ప్థానికి అనుమతుల్తో పాటు నిధులు కూడా ఇవ్వాల్ని కోరిన్లు స్మాచారం జీవన్ మిషన్ , రాష్ట్రానికి సంబంధించి అనేక కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నీటి సరఫరా ప్రాజెక్టుల ప్రగతి, భవిష్యత్ ప్రణాళికలు, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాలపై చర్చించారు. జలవనరుల సమర్థవంతమైన వినియోగం కోసం కేంద్ర సహకారాన్ని కోరారు.

## వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం

● ప్రాజక్టు పూర్తి కావాలంటే రూ.4 వేల కోట్లు కావాలి, 2 ఏళ్ల సమయం పడుతుంది ● మంత్రి నిమ్మల రామానాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వెలిగొండ ప్రాజక్టు పనులను పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసిన ఘనత గత ప్రభుత్వానిదని, ఆ ప్రాజక్టు పూర్తి కావాలంటే దాదాపు రూ. 4 వేల కోట్ల నిధులతో పాటు 2 ఏళ్ల సమయం పడుతుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ 4.50 లక్షల ఎకరాలకు సాగు నీరు, 25 లక్షల మందికి త్రాగు నీరు అందజేసే వెలిగొండ ప్రాజక్టు ప్రధాన పనులు ఏవీ పూర్తి చేయకుండా రైతులను గృహనిర్బంద చేసి పటిష్టమైన బందోబస్తు మధ్య ఆ ప్రాజక్టును జాతికి అంకితం చేయడం జరిగిందన్నారు. శ్రీ శైలం వద్ద నున్న హెడ్ రెగ్యులేటరీ, రిటైనింగ్ వాల్ పనులు, మొదటి, రెండవ సొరంగం పనులను, ఫీడర్ కెనాల్ పనులను మరియు నిర్వాశితుల కాలనీల నిర్మాణ పనులను ఏ మాత్రం పూర్తి చేయకుండా వెలిగొండ ప్రాజక్టును జాతికి అంకితం చేయడం జరిగిందన్నారు. సొరంగం-1 లో 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మేర రోడ్డును మరియు సొరంగం-2 లో 2.00 లక్షల క్యూబిక్ మీటర్లు మట్టిని తొలగించాల్సి ఉందని, అందుకు దాదాపు తొమ్మిది మాసాలు పడుతుందన్నారు. సొరంగం -2 లో ఇంకా డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ చేయాల్సిన పనులు ఉన్నాయని అందుకు దాదావు ఎనిమిది మాసాలు పడుతుందన్నారు. అదే విధంగా సొరంగం-2 లో 6.8 కి.మి.మేర లైనింగ్ పనులు ఉన్నాయని, భారీ టన్నెల్ బోరింగ్ మిషన్ కూడా ఉందని, దాన్ని తొలగించేందుకు చాలా సమయం పడుతుందన్నారు. 21.8 కి.మి. మేర ఫీడర్ కెనాల్ పనులను కూడా నిర్వహించాల్సి ఉందన్నారు. ఇన్ని పనులు పెండింగ్ లో ఉంటే వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేయడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. అదే విధంగా ఈ ప్రాజెక్టు విషయంలో తమ ప్రభుత్వంపై బురద జల్లే విధంగా ప్రతి పక్షపార్టీ నాయకులు మాట్లాడం వింతగా ఉందన్నారు. 1996 సంవత్సరంలో ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆ ప్రాజెక్టుకు భూమి పూజచేసి, 2014 లో రూ.1,373 కోట్లను కేటాయింది అందులో 96 శాతం నిధులు అంటే రూ.1,319 కోట్లను వెచ్చించి 30 శాతం పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో భారీ స్థాయిలో బడ్జెట్ రూ.3,518 కోట్లు కేటాయిస్తున్నట్లు చూపించినప్పటికీ అందులో కేవలం 18 శాతం నిధులు అంటే రూ.647 కోట్లను మాత్రమే వెచ్చించడం జరిగిందన్నారు.

# మార్చి 1 నుండి 20 వరకు ఇంటర్ పరీక్షలు



● 1నుండి 19 వరకూ ఇంటర్ ప్రథమ,3నుండి 20 వరకూ ద్వితీయ సంవత్సర పరీక్షలు ● మార్చి 3 నుండి 15 వరకూ ఎపి ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్మీడియెట్ పరీక్షలు ● ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు ● పరీక్షా కేంద్రాల్లో అవసరమైన కనీస సౌకర్యాలు కల్పనకు ఏర్పాట్లు ● ఫిర్యాదులు స్వీకరణకు రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ రూమ్ నంబరు:1800 425 1531 ● జిల్లా కేంద్రాల్లో కూడా కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయాలి ● పరీక్షల ఏర్పాట్లను సమీక్షించిన సిఎస్ విజాయనంద్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మార్చి 1వ తేదీ నుండి 20వ తేదీ వరకూ ఇంటర్మీడియెట్ పరీక్షలు జరగన్నాయి.మార్చి 1నుండి 19 వరకూ ప్రథమ సంవత్సర పరీక్షలు,3 నుండి 20 వరకూ ద్వితీయ సంవత్సర పరీక్షలు రోజూ ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకూ జరగనుండగా 26 జిల్లాల్లో 1535 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా మొత్తం 10 లక్షల 58వేల 892 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు.అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటికి సంబంధించిన ఇంటర్మీడియెట్ పరీక్షలు మార్చి 3 నుండి 15వ తేదీ వరకూ జరగనుండగా 325 కేంద్రాల్లో ఈపరీక్షలకు మొత్తం 67వేల 952 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు
ఈ పరీక్షల ఏర్పాట్లపై గురువారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి-ఏప్రిల్ నెలలు పరీక్షల మాసాలని కావున ఆయా పరీక్షలు సజావుగా సాగేందుకు తగిన విస్తృత ఏర్పాట్లు చేయాలని కలక్టర్లు,ఎస్పిలను ఆదేశించారు.ఈపరీక్షలకు సంబంధించి 1535 కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటిలో 68 కేంద్రాలను సెన్సిటివ్,36 కేంద్రాలు వల్నరబుల్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని అక్కడ గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు.
వేసవి దృష్ట్యా ఆయా పరీక్షా కేంద్రాల్లో తాగునీరు,ప్రథమ చికిత్స ఏర్పాట్లు,విద్యుత్,బెంచ్ లు వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ కలక్టర్లకు స్పష్టం చేశారు.పరీక్షల సమయంలో పేపరు లీకేజి వంటి వదంతులు తప్పుడు వార్తలు ప్రసారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు వీలుగా పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు జారీ చేయాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల పరిధిలో పరీక్షల సమయంలో జిరాక్సు కేంద్రాలు,నెట్ కేంద్రాలు మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు.
విద్యాశాఖ కార్యదర్శి కె.శశిధర్ మాట్లాడుతూ ఇంటర్మీడియెట్ మరియు ఎపి ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణకు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఆయా పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా ఆర్టీసీ తగిన బస్సులను నడపాలని చెప్పారు.పరీక్షల నిర్వహణలో ఫిర్యాదుల స్వీకరణకు రాష్ట్ర స్థాయిలో టోల్ ఫ్రీ నంబరు 1800 425 1531 కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా జిల్లా కేంద్రాల్లో కూడా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని కలక్టర్లకు సూచించారు. వయోజన విద్యాశాఖ డైరెక్టర్ కృతికా శుక్ల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏర్పాట్లను వివరిస్తూ పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక వస్తువులేవీ అనుతించ కూడదని స్పష్టం చేశారు.తగిన తాగునీరు అందుబాటులో ఉంచడం తోపాటు తగిన వెలుతురు ఉండాలని,విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సూచించారు.అన్ని పరీక్షా కేంద్రాలను సిసిటివి కవరేజ్ తో అనుసంధానించి చీఫ్ సూపరింటిండెంట్ ఆ సిసి కెమెరాలను లైవ్ స్ట్రీమింగ్ ద్వారా పర్యవేక్షించాలని తెలిపారు.అంతేగాక ప్రథమ చికిత్స సౌకర్యాన్ని అందుబాటులో ఉంచడం తోపాటు అత్యవసర సమయాల్లో చికిత్సకై 108 అంబులెన్సును కూడా అందుబాటులో ఉంచేలా చూడాలని తెలిపారు.ప్రశ్నాపత్రాలను పోలీస్ స్టేషన్ సేఫ్ కస్టడీ ఉంచి ఆయా పరీక్షా కేంద్రాలకు తీసుకువెళ్ళాలని పరీక్ష అనంతరం జవాబు పత్రాలను సీల్ చేసి చీఫ్ సూపరింటిండెంట్,డిపార్టుమెంటల్ అధికారి ఆయా జవాబు పత్రాల బండిళ్ళను స్పీడు పోస్టు ద్వారా పంపాలని చెప్పారు. ఈసమావేశంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్ల, వర్చువల్ గా జిల్లా కలక్టర్లు,ఎస్పిలు,సిపిలు,డిఇఓలు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఫించన్ల వెరిఫికేషన్ పారదర్శకంగా జరుగుతుంది

### రాష్ట్ర ఎమ్.ఎస్.ఎం.ఈ. సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో దివ్యాంగుల ఫించన్ల వెరిఫికేషన్ ఎంతో పారదర్శకంగా జరుగుతున్నదని రాష్ట్ర ఎమ్.ఎస్.ఎం.ఈ., సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపవర్మెంట్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దాదావు ఎనిమిది లక్షల దివ్యాంగులకు సామాజిక భద్రతా ఫించన్లు పంపిణీ చేయడం జరుగుతుందని, ఇందులో ఇప్పటి వరకూ 1.20 లక్షల ఫించన్ల వెరిఫికేషన్ పూర్తి అయినట్లు తెలిపారు. గతంలోని నియమ నిబంధల ప్రకారమే ఈ ఫించన్ల వెరిఫికేషన్ జరుగుతున్నదని, అర్హులైన ఏ ఒక్కరికీ ఎటు వంటి అన్యాయం జరుగదన్నారు. ఒక జోన్ లోని వైద్యులు మరో జోన్ లో ఈ వెరిఫికేషన్ను ఎంతో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎమ్.ఎస్.ఎం.ఈ.ల సర్వే కూడా ముమ్మరంగా సాగుతున్నదని, ఇప్పటి వరకూ 50 శాతం మేర సర్వే పూర్తయిందని, ఈ సర్వేకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుది గడువు నిర్ణయించినట్లు మార్చి 15 కల్లా ఈ సర్వే పూర్తవుతుందని ఆయన తెలిపారు.

# పాఠశాలల సమగ్ర అభివృద్ధిలో పూర్వవిద్యార్థుల భాగస్వామ్యం

● ఉపాధ్యాయులకు ప్రస్తుతమున్న 45 యాప్ ల స్థానంలో ఒకటే యాప్ ● పెద్ద పాఠశాలల్లో ఎస్టేట్ మేనేజర్స్ వ్యవస్థ! ● పాఠశాల విద్యాశాఖకు సంబంధించి ఒకటే డ్యాష్ బోర్డ్! ● పాఠశాల విద్య, సమగ్ర శిక్షపై సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశాలు



అమరావతిః ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ బ్లూ ప్రింట్‌లో పూర్వ విద్యార్థిసంఘాలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని కాంక్షించే వారిని స్కూల్ మెంటార్లుగా వినియోగించుకునే వ్యవస్థను రూపొందించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో పాఠశాల విద్య, సమగ్ర శిక్షపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ముందుకొచ్చే దాతలకు ఆయా పాఠశాలల సమగ్ర సమాచారం, మౌలిక వసతుల అవసరాలను తెలియపరిచి, నేరుగా పాఠశాలలు, కళాశాలలకే దాతల విరాళాలు అందే వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలు, నిధుల వినియోగం, వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్ పై సమావేశంలో కూలంకుషంగా చర్చించారు. అదే విధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేసి కంప్యూటర్ ల్యాబ్ లు, స్టెమ్ ల్యాబ్ లు, స్కూల్ లైబ్రరీలను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

**పాఠశాల విద్యాశాఖకు సంబంధించి ఒకటే డ్యాష్ బోర్డ్**

ఉపాధ్యాయులకు ఇప్పుడు 45 యాప్ ల స్థానంలో ఒకే యాప్ ను తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. ఉపాధ్యాయులు కేవలం బోధన, హాజరు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ఎక్కువ సమయం కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెద్ద పాఠశాలల్లో ఎస్టేట్ మేనేజర్స్ వంటి వ్యవస్థను తీసుకురావాలని, క్లస్టర్ స్థాయిలో సీఆర్పీలను వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాల విద్యాశాఖకు సంబంధించి అన్ని అంశాలు ఏకీకృతం చేసి ఒకే డ్యాష్ బోర్డ్ రూపొందించాలన్నారు. మంత్రి నుంచి క్షేత్రస్థాయి వరకు లాగిన్ లు రూపొందించి, ఒకే సమాచారాన్ని పదేపదే సేకరించే పద్ధతికి స్వస్తి పలకాలని, ఉపాధ్యాయుల సమయాన్ని విద్యార్థుల కోసం సద్వినియోగపరుచుకునేలా చూడాలని ఆదేశించారు. జీవో 117 ఉపసంహరణ తర్వాత మోడల్ ప్రైమరీ స్కూళ్లను గరిష్టస్థాయిలో ఏర్పాటుచేసి ఒక క్లాస్ కు ఒక టీచర్ ను కేటాయించాలని, క్రమంగా ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య తగ్గే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ వి.విజయ్ రామరాజు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ముంబై అభివృద్ధి అభినందనీయం..




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశ ఆర్థిక రాజధాని ముంబయి నగర అభివృద్ధిలో అనుసరిస్తున్న విధానాలను ఏపీలో కూడా అమలు చేసేందుకు ప్రభుత్వం అధ్యయనం చేస్తుంది..

అక్కడి అధికారులు తీసుకుంటున్న ప్రణాళికలపై చర్చించేందుకు మంత్రి నారాయణ బృందం ముంబయిలో పర్యటించింది. ఈ సందర్భంగా గురువారం ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ(ఎం.ఎం.ఆర్.డి.ఎ.) అధికారులతో మంత్రి నారాయణ, సీఆర్డీఎ కమిషనర్ కన్నబాబు, ఇతర అధికారులు సమావేశమయ్యారు. ఎం.ఎం.ఆర్.డి.ఎ. ప్లానింగ్ డైరెక్టర్ శంకర్ దేశ్ పాండే మంత్రికి ఘన స్వాగతం పలికారు. మహా ముంబయి నగరాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడంలో ఎం.ఎం.ఆర్.డి.ఎ. కీలక పాత్ర వహిస్తుంది.
ముంబయిలో రోడ్లు, మెట్రో రైలు, హౌసింగ్ ప్రాజెక్టులను కూడా ఈ సంస్థ చేపడుతుంది. పెరుగుతున్న జనాభాకు తగ్గట్లుగా రోడ్ల అభివృద్ధి, మెట్రో రైలు ప్రాజెక్టు ప్లానింగ్, రవాణా ప్రణాళికలు, ఇళ్ల నిర్మాణం ప్రణాళికాబద్ధంగా ఎలా చేపడుతుందనే అంశాలతో పాటు ముంబయి మహానగరంలో విదేశీ పెట్టుబడుల సహకారంతో మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్న విధానాన్ని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అక్కడి అధికారులు మంత్రి నారాయణకు వివరించారు. అలాగే భూములను అభివృద్ధి చేయడం ద్వారా నిధులను సమీకరిస్తున్న విధానాన్ని కూడా తెలియజేశారు.
ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం నిధుల సమీకరణ ఏవిధంగా చేస్తున్నారనే అంశాలను కూడా వివరించారు. ఆంధ్రప్రదేశ్లో అమరావతితో పాటు ఇతర నగరాలు, పట్టణాల అభివృద్ధిలో కొన్ని అంశాల్లో ముంబయి తరహా ప్రణాళికలను అమలు చేసే ఆలోచనలో ఉన్నారు. ఈ విషయమై సీఎం చంద్రబాబుతో చర్చించిన అనంతరం ఆయా అంశాలపై ఒక నిర్ణయానికి రానున్నారు.

## జైల్లో అదనపు వసతులు కావాలంటూ

# వంశీ కోర్టులో పిటిషన్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ ప్రస్తుతం రిమాండ్ లో ఉన్న మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కస్టడీ, జైల్లో అదనవు వసతులపై ఇరు వర్గాలు దాఖలు చేసిన పిటిషన్లపై విజయవాడ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల కోర్టులో విచారణ జరిగింది. వల్లభనేని వంశీపై నమోదైన కేసులపై దర్యాప్తు కోసం పోలీసులు ఆయన కస్టడీ కోరగా.. జైల్లో తనకు అదనవు వసతులు కావాలంటూ వంశీ కోర్టును కోరారు. గత వైసీపీ ప్రభుత్వంలో గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో సాక్ష్యుల్ని బెదిరించిన ఆరోపణలపై అరెస్టు అయిన వల్లభనేని వంశీని కోర్టులో హాజరుపర్చిన పోలీసులు విజయవాడ సబ్ జైలుకు రిమాండ్ పై పంపారు. ఆ తర్వాత జైల్లో తనకు జైల్లో బెడ్ తో పాటు ఇంటి నుంచి ఆహారం, ఇతర వసతులు కల్పించాలంటూ వంశీ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో వంశీ ఏమేం కోరుతున్నారో రాతపూర్వకంగా తెలుసుకుని చెప్పాలని కోర్టు నిన్న పోలీసుల్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఇంటి భోజనంతో పాటు మంచంలా ఎత్తున్న టేబుల్ ఏర్పాటు చేయాలని కోరారు. అయితే వంశీ ఆరోగ్యంపై రిపోర్టు ఇమ్మని కోర్టు ఆదేశించింది. మరోవైపు ఈ కేసులో అదనపు వివరాలు రాబట్టేందుకు వంశీని కస్టడీకి ఇవ్వాలంటూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్ పై ప్రాసిక్యూషన్ లాయర్లు వాదనలు వినిపించారు. వంశీకి ఈ కేసుకు ఎలాంటి సంబంధం లేదని అతని లాయర్లు కోర్టుకు తెలిపారు. ఇప్పటికే పది రోజులకు పైగా జైల్లో ఉన్న వంశీని కస్టడీకి ఇవ్వాల్సిన అవసరం లేదని తెలిపారు. దీనిపై ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు.. రేవు దీనిపై తీర్పు ఇస్తామని వెల్లడించింది. అలాగే వంశీకి ఇంటి భోజనం, ఇతర వసతులపైనా రేవు తమ నిర్ణయం చెబుతామని జడ్జి తెలిపారు.

# విద్యార్థుల పట్ల బాధ్యతతో మెలగండి

● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ● కొండపి ఎంజేపీ విద్యార్థిపై వేడి పాలు పడిన ఘటనపై తీవ్ర ఆగ్రహం ● గురుకులం కార్యదర్శితో ఫోన్లో మాట్లాడిన మంత్రి సవిత ● గాయపడిన విద్యార్థికి మెరుగైన వైద్యమందించాలని ఆదేశం ● విద్యార్థి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు గురుకుల కార్యదర్శి మాధవీలత వెల్లడి ● విద్యార్థి ఆరోగ్యంపై మంత్రి బాలవీరాంజనేయులతోనూ ఆరా

అమరావతి : కొండపి ఎంజేపీ బాలుర పాఠశాలలో వేడి పాలు పడి విద్యార్థి గాయపడిన ఘటనపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, సిబ్బంది నితంతరం అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థుల భద్రత పట్ల బాధ్యతతో మెలగాలని గురుకులం కార్యదర్శి మాధవీలతను ఫోన్లో ఆదేశించారు. గురువారం ఉదయం కొండపి ఎంజేపీ బాలుర పాఠశాలలో అయిదో తరగతి చదువున్న మధుమోహన్ పాలు తాగడానికి కిచెన్ రూమ్ కు వెళ్లాడు. పాలు తాగి వస్తున్న క్రమంలో పక్కన టేబుల్‌పై ఉన్న వేడి పాలుతోఉన్న గిన్నె దొర్లి మధు మోహన్‌పై పడిపోయింది. దీంతో బాలుడి చాతి కింద, పొట్ట భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే బాలుడిని ఒంగోలు కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి ఇన్చార్జి అంకిరెడ్డి బాలునికి వైద్య సేవలందించారు. ఘటన జరిగిన వెంటనే ఎంజేపీ ఇన్చార్జి వార్డెన్ స్రవంతి బాలుని తల్లిదండ్రులకు సమాచారమందించారు.

**మంత్రి సవిత ఆగ్రహం :** విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి సవిత...గురుకులం కార్యదర్శి మాధవీలతతో ఫోన్ లో మాట్లాడారు. బాలుని ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. బాలుని ఆరోగ్యం నిలకడగా ఉందని, తీవ్ర గాయాలు కావడంతో మరో మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉంచుతున్నట్లు వెల్లడించారు. దీనిపై మంత్రి సవిత స్పందిస్తూ, బాలునికి మెరుగైన వైద్యమందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు బాలుని ఆరోగ్యంపై వివరాలు అందివ్వాలని స్పష్టంచేశారు. వేడి పాలు ఉన్నచోట హాస్టల్ నిర్వాహకులు, సిబ్బంది లేకపోవడంపై మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతమైతే హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత హెచ్చరించారు.



మంత్రి వీరాంజనేయులతోనూ మాట్లాడిన సవిత

స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డొక్కా బాలవీరాంజనేయులతోనూ మంత్రి సవిత మాట్లాడారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే మంత్రి బాలవీరాంజనేయులు ఒంగోలులోని కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థిని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి, విద్యార్థికి మెరుగైన వైద్యమందించాలని ఆదేశించారు. ఎంజేపీ స్కూల్లో జరిగిన ఘటనపై మంత్రి సవితకు మంత్రి బాలవీరాంజనేయులు సమాచారమందించారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి గురించి మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు.

సూర్య
విజయవాడ
శుక్రవారం
21 ఫిబ్రవరి 2025



# సంపాదకీయం

suryaeditpage@gmail.com

ఒక దేశం అభివృద్ధి బాటలో పయనించాలంటే అక్కడ ఉండే ప్రజల సహకారం అవసరం. దీనికి ప్రజలందరికీ వివక్ష లేకుండా సామాజిక న్యాయం అందించబడాలి. ఒకవేళ సరైన రీతిలో సామాజిక న్యాయం అమలుకాకపోతే అక్కడ ప్రజలలో అసంతృప్తి పేరుకొని ఆందోళనలు, పోరాటాలు, ఉద్యమాలు చెలరేగుతాయి.

సమాజంలో వనరులు, అవకాశాలు, విశేషాధికారాల నిష్పాక్షిక, సమాన పంపిణీని సామాజిక న్యాయం అంటారు. దీనిని పంపిణీన్యాయం అని కూడా అంటారు. ఈ భావన ప్లేటో తాను వ్రాసిన " ది రిపబ్లిక్ " గ్రంథంలో ప్రస్తావించారు. ఆధునిక కాలంలో ఈ భావన పంతొమ్మిదివ శతాబ్దం ప్రారంభంలో పారిశ్రామిక విప్లవ అనంతరం పెట్టుబడిదారీ దోపిడీకి బలైపోతున్న మానవ శ్రమకు పరిష్కారం చూపించి సమానత్వ సమాజాలను సృష్టించే లక్ష్యంగా యూరప్ అంతటా జరిగిన పౌర విప్లవాల సమయంలో ఉద్భవించింది. సామాజిక న్యాయం అంటే వ్యక్తికి సమాజానికి మధ్య న్యాయమైన సంబంధం. సరళంగా చెప్పాలంటే, సమాజంలో సంపద, అవకాశాలు, హక్కుల పంపిణీ పరంగా న్యాయాన్ని సూచిస్తుంది. ఇది జాతి, లింగం, మతంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ సమానత్వంతో జీవిస్తు న్నారనే భరోసా ప్రజలలో కలగాలి. చట్టబద్ధమైన పాలన ద్వారా సామాజిక ఆర్థిక అసమానతల సవాలును ఎదుర్కోవడం దీని లక్ష్యం.

సామాజిక న్యాయం సమాజాలు, ఆర్థిక వ్యవస్థలు మెరుగ్గా పనిచేసేలా చేస్తుంది. పేదరికం, అసమానతలు, సామాజిక ఉద్రిక్తతలను తగ్గిస్తుంది. సామాజిక న్యాయం

## నవ సమాజ నిర్మాణంలో సామాజిక న్యాయం

యొక్క ఆలోచన ఏమిటంటే చట్టపరమైన, రాజకీయ, ఆర్థిక, ఇతర పరిస్థితులతో సంబంధం లేకుండా ప్రజలు సంపద, ఆరోగ్యం, శ్రేయస్సు, న్యాయం, సమాన ప్రాప్తిని కలిగి ఉండాలి. ఆర్థిక పరంగా, సామాజిక న్యాయ ప్రయత్నాలు సాధారణంగా జాతి, లింగం మతం వంటి సమూహ గుర్తింపు లేదా జనాభా లక్షణాల ద్వారా నిర్వచించబడిన వివిధ సమూహాల ఆర్థిక స్థితిని పెంచడానికి ప్రయత్నిస్తాయి. చట్టపరంగా ఎలాంటి వివక్షత, తారతమ్యం లేకుండా ప్రజలందరికి సమన్యాయం జరగాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చిన రోజుకు గుర్తుగా జరుపుకుంటారు. పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలను అధిగమించ డానికి చేయవలసిన కృషికోసం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారు. "సామాజిక న్యాయం కోసం ప్రపంచ కూటమి: అంతరాలను తగ్గించి పొత్తులను నిర్మించడం." అనే ఇతివృత్తాన్ని ఈ ఏడాది తీసుకున్నారు. దేశాలలో అంతర్గతంగా, విభిన్న దేశాల మధ్య శాంతి, భద్రతను సాధించడానికి, నిర్వహించడానికి సామాజిక అభివృద్ధి, సామాజిక న్యాయం ఎంతో అవసరమని, అన్ని మానవ హక్కులు, ప్రాథమిక స్వేచ్ఛల పట్ల గౌరవం లేనప్పుడు సామాజిక అభివృద్ధి, సామాజిక న్యాయం పొందలేమని ఈ దినోత్సవం గుర్తిస్తుంది. న్యాయమైన, మరింత సమానమైన సమాజాలను నిర్మించాల్సిన అవసరం గురించి అవగాహన పెంచడం ఈ రోజు లక్ష్యం. పేదరిక నిర్మూలన, పూర్తి ఉపాధి, గౌరవప్రదమైన పనిని ప్రోత్సహించడం, లింగ సమానత్వం, సామాజిక శ్రేయ–స్సు, అందరికీ న్యాయం పొందడంలో అంతర్జాతీయ సమాజం యొక్క ప్రయత్నాలను మరింత బలోపేతం చేయడానికి ఈ దినోత్సవం దోహదపడుతుంది. సమాజం తన సామాజిక వనరులను ఎలా విభజిస్తుందో దానిలో న్యాయాన్ని ఇది నొక్కి చెబుతుంది. సామాజిక న్యాయం సామాజిక సంస్థలలో హక్కులు బాధ్యతలను ఏర్పరుస్తుంది. సహకార ప్రయోజనాలు, ఖర్చులలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావడానికి అనుమతిస్తుంది. పన్నులు, సామాజిక బీమా, ప్రజారోగ్యం, ప్రజా విద్య, ప్రజా సేవలు, కార్మిక చట్టం, మార్కెట్ నియంత్రణ అనేవి సమాన అవకాశాలు, సంపద పంపిణీని నిర్ధారించడంలో సహాయపడే కొన్ని సంబంధిత సంస్థలు.

సామాజిక న్యాయం సమస్య సామాజిక సమానత్వంతో ముడిపడి ఉంది. స్వాతంత్ర్యం సమయంలో సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం అనే భావన రాజ్యాంగ నిర్మాతలను బాగా ప్రభావితం చేసింది. సోషలిస్ట్, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర వంటి పదాలను అదే కారణంతోనే రాజ్యాంగ ప్రవేశికలో చేర్చారు. సామాజిక న్యాయం అంటే అన్ని వర్గాల ప్రజలను ఎటువంటి సామాజిక భేదం లేకుండా న్యాయంగా చూసుకోవడం. ఇది సమాజంలోని పేద తరగతులు (ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీలు), మహిళల పరిస్థితులు బలోపేతం అవుతాయని నిర్ధారిస్తుంది. ఇది సంపద, జీతం, ఆస్తిలో స్పష్టమైన అసమానతలను తొలగిస్తుంది. "పంపిణీ న్యాయం" అని పిలువబడేది సామాజిక, ఆర్థిక న్యాయాల కలయిక. ప్రవేశిక కింద భారతీయులందరికీ అవకాశం, హోదాలో సమానత్వం హామీ ఇవ్వబడింది. సామాజిక పురోగతికి సామాజిక న్యాయాన్ని ఒక సమర్థవంతమైన సాధనంగా మార్చడానికి, విధానాలు సరిగ్గా, నిష్పాక్షికంగా అమలు చేయబడతాయని పాలకులు హామీ ఇవ్వడం చాలా ముఖ్యం. మన దేశంలో సామాజిక న్యాయం రాజ్యాంగం ఆర్టికల్స్ ద్వారా దేశ ప్రజలకు హామీ ఇస్తుంది. ఆర్టికల్ 15(1) మతం, జాతి, కులం, లింగం లేదా పుట్టిన ప్రదేశం ఆధారంగా వివక్షను నిషేధిస్తుంది. ఆర్టికల్ 16(1) అందరికీ సమానావకాశాలు కల్పిస్తుంది. ఆర్టికల్ 17 అంటరానితనాన్ని నిర్మూలించి దాని ఉనికిని నిషేధించింది. ఆర్టికల్ 19 దేశ ప్రజల ప్రాథమిక హక్కులను ప్రతిబింబిస్తుంది. 23, 24 ఆర్టికల్స్ దోపిడీకి వ్యతిరేకంగా ప్రాథమిక హక్కులను కల్పిస్తున్నాయి. ఆర్టికల్ 38 ప్రజల సంక్షేమాన్ని పెంపొందించడానికి ఒక సామాజిక క్రమాన్ని రూపొందించాలని రాష్ట్రాన్ని నిర్దేశిస్తుంది. జీవితం అర్థవంతంగా, గౌరవంతో జీవించగలిగేలా ఉండాలంటే, మన రాజ్యాంగంలో పొందుపరచబడిన విధంగా అందరికీ న్యాయం చేయడం, వారి హక్కులను కాపాడడం చాలా ముఖ్యం. ఇది సమాజంలోని పేదలు, బలహీన దళితులు, గిరిజనులు, అణగారిన వర్గాల బాధలను తగ్గించడానికి ఒక సాధనం. ఇది ఆరోగ్యం, విద్య సౌకర్యాలను అందించడం ద్వారా మానవ వనరుల పరిరక్షణకు సహాయపడుతుంది. సమాజంలో కుల వ్యవస్థ, అంటరానితనం, ఇతర వివక్షత వంటి సవాళ్లను నిర్మూలించడానికి సహాయపడుతుంది. మహిళల పట్ల దుర్వినియోగాన్ని పరిష్కరించడానికి సామాజిక న్యాయం తప్పనిసరి. వరకట్నం, ఆడ భ్రూణహత్య వంటి దురాచారాలు తగ్గుతాయి. ఇది తగ్గుతున్న లింగ నిష్పత్తి, బాలికలకు పరిమిత విద్యా అవకాశాల సమస్యలను కూడా పరిష్కరిస్తుంది. అన్ని వర్గాల ప్రజలకు వారి సామాజిక, ఆర్థిక స్థితి, వారి ఆర్థిక వనరులతో సంబంధం లేకుండా సామాజిక న్యాయాన్ని అందించాలి. దీనిని పూర్తిగా అమలు చేస్తే సమాన అవకాశాలను నిర్ధారించడంలో సహాయపడుతుంది. పిల్లలకు సంబంధించి బాలకార్మికత, బాల్యవివాహం, పోషకాహార లోపం, ఆడపిల్లల పట్ల లింగ వివక్షత, పిల్లలపై వేధింపులు, పిల్లల అశ్లీలత, శిశు మరణాలు లేకుండా ఉండాలి. మైనారిటీలకు సంబంధించి ఏటువంటి సమస్యలు లేకుండా చూడాలి.

# హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ ఢమాల్


తేజస్వి
హైదరాబాద్

■ ధరలు పాతాళ దిశగా పయనిస్తున్న సూచనలు ■ అక్రమ నిర్మాణాలను కూల్చివేయడమే లక్ష్యంగా హైడ్రా ఆపరేషన్స్ ■ ఆగిన అనేక ప్రాజెక్టులు తగ్గిన కొత్త పెట్టుబడులు
■ నిరుత్సాహపరుస్తున్న పెరిగిన ఆస్తి పన్నులు ప్రధాన కారణం
■ అద్దె ద్వారా ఆదాయం పొందే వారిపై అధిక పన్ను భారం

ఒకప్పుడు హైదరాబాద్ అంటే రియల్ ఎస్టేట్ రంగానికి ఒక బంగారు బాతు. కానీ ఇప్పుడు మాత్రం పాతాళ దిశగా పయనిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. తాజాగా హైదరాబాద్ లో రెసిడెన్షియల్ మార్కెట్ తీరుతెన్నులను విశ్లేషిస్తూ, క్రెడాయ్ సంస్థ, సిఆర్ ఐ మ్యాట్రిక్స్ సంస్థలు సంయుక్త ఆద్వర్యంలో 'హైదరాబాద్ హౌజింగ్ రిపోర్ట్' పేరుతో ఒక నివేదికను విడుదల చేసాయి.మొత్తం ఎనిమిది త్రైమాసికాల్లో 2023 నుండి 2024 మధ్య ఇండ్ల అమ్మకాలు ఎలా ఉన్నాయి అన్న అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ నివేదికను రూపొందించారు. ఈ నివేదిక ముఖ్య వివరాలను గమనిస్తే హైదరాబాద్ లో ఇళ్ళ అమ్మకాలు 22 శాతం పడిపోవటం, మూడు నెలల్లో కేవలం 16 వేల యునిట్లే అమ్ముడు కావడం, ఒక్క ఏడాదిలోనే ఐదు వేల యూనిట్ల తగ్గుదల ఉండటం వంటివి ప్రత్యక్షంగానే హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ కుదేలవుతున్న తీరుకు అద్దం పడుతున్నాయి. ఈ పరిస్థితి ఇప్పటి నుండే కాదు దాదాపు కోవిడ్ తర్వాత నుండి కూడా మార్కెట్ స్తబ్దత కొంత స్థాయిలో కనబడుతూనే ఉంది.

ఇప్పుడు కూడా తెలంగాణలో ఈ రియల్ ఎస్టేట్ క్షీణతకు ప్రధాన కారణాలను గమనిస్తే ఒక కారణంగా హైడ్రా ఆపరేషన్స్‌లో భాగంగా అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం. దీని వల్ల అనేక ప్రాజెక్టులు ఆగిపోయాయి, కొత్త పెట్టుబడులు కూడా తగ్గాయి. ఇంకా గత కొన్ని సం వత్సరాలుగా హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాల్లో స్థలాల ధరలు విపరీతంగా పెరిగాయి. దీనితో వినియోగదారులు కొనుగోలు నిర్ణయాలనువాయిదా వేస్తున్నారు. అలాగే నిర్మాణాల విషయంలో ప్రభు త్వ మంజూరులో జాప్యం జరగడం వల్ల కూడా కొత్త ప్రాజెక్టులకు ముందడుగు పడటం లేదు. రియల్ ఎస్టేట్ డెవలపర్లు విపరీతమైన ఆర్థిక ఒత్తిడి కూడా ఎదుర్కుంటున్నారు. అలాగే ఆర్థిక మాంద్యం, వడ్డీ రేట్ల పెరుగుదల కూడా రియల్ ఎస్టేట్ క్షీణతకు ఒక కారణం. బ్యాంకుల గృహ రుణాల వడ్డీ రేట్లు పెరగడంతో కూడా కొనుగోలు శక్తి తగ్గిపోయింది. స్టార్టప్ లు, ఐటి కంపెనీలు ఉద్యోగ నియామకాలను తగ్గించడంతో ఇళ్ళ కొనుగోలు కూడా మందగించింది. వర్క్ ఫ్రం హోమ్ సంస్కృతి పెరగడం వల్ల కమర్షియల్ రియల్ ఎస్టేట్ ఆదాయం కూడా తగ్గి పోయింది. అందువల్ల ఐటి ఉద్యోగుల కోసం నిర్మించిన అపార్ట్మెం ట్లకు కూడా డిమాండ్ తగ్గింది. రియల్ ఎస్టేట్ క్షీణతకు ఇంకో కారణం పెరుగుతున్న నిర్మాణ ఖర్చులు. సిమెంట్, ఇనుము , ఇతర నిర్మాణ సామగ్రి ధరలు పెరగడం వల్ల అపార్ట్మెంట్ల ఖరీదు ఎక్కువైం ది. డెవలపర్లు ఈ ఖర్చులు భరించలేకపోవడం వల్ల కొన్ని ప్రాజెక్టులు నిలిచిపోయాయి కూడా. కొన్ని అక్రమ లే అవుట్లు,నకిలీ రిజిస్ట్రేషన్ల వల్ల కూడా రియల్ ఎస్టేట్ మీద పెట్టుబడిదారుల నమ్మకం పోయిం ది. కొత్త ప్రాజెక్టులపై కూడా వినియోగదారులకు అనుమానాలు ఉండటం కూడా రియల్ ఎస్టేట్ క్షీణతకు ఒక కారణం.

తెలంగాణలో ఆస్తి పన్నులు అధికంగా ఉండటం రియల్ ఎస్టేట్




పెట్టుబడులను నిరుత్సాహపరుస్తున్న ప్రధాన కారణాలలో ఒకటి. పెరిగిన ఆస్తి పన్నులు పెట్టుబడిదారులపై భారాన్ని పెంచుతాయి. ఇప్పుడు జిహెచ్ ఎం సి ,హెచ్ ఎం డి ఏ పరిధిలో ఆస్తి పన్నులు గణనీయంగా పెరిగాయి. 2022-23 లో జిహెచ్ ఎం సి ఆస్తి పన్ను 20 శాతం పెంచబడింది. దీని ప్రభావం నేరుగా కమర్షియల్ ,రెసిడెన్షియల్ ప్రాపర్టీలపై ఉంది. హైదరాబాద్ లో కమర్షియల్ ప్రాపర్టీలకు అధిక పన్ను ఉండటంతో,భారి పెట్టుబడులు తగ్గుతున్నాయి. దీని వల్ల అద్దె ద్వారా ఆదాయం పొందే వారిపై అధిక పన్ను భారం పడుతుంది.ఆస్తి పన్ను పెరగడం వల్ల, భవిష్యత్తులో అద్దె పెంచాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో, అద్దెదారులు కొత్త ప్రాజెక్టులకు దూరంగా ఉంటున్నారు

కొత్త ప్రాజెక్టుల అనుమతులకు అధిక రుసుములు వసూలు చేయడం కూడా ఒక కారణం. Layout Regularization Scheme (LRS) & Building Regularization Scheme (BRS) వంటి ప్రభుత్వ విధానాలు కొత్త ప్రాజెక్టుల ఖర్చును పెంచుతున్నాయి. DTCP & HMDAపరిధిలో గృహ నిర్మాణ అనుమతులకు అధిక చార్జీలు ఉండటం, డెవలపర్లను వెనక్కి తగ్గిస్తోంది. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర ల తో పోల్చితే, హైదరాబాద్లో ఆస్తి పన్నులు ఎక్కువ.అందువల్ల, కొన్ని ప్రపంచస్థాయి కంపెనీలు, ఫారెయిన్ పెట్టుబడిదారులు హైదరాబాద్ కంటే బెంగళూరు, పుణే వంటి నగరాలను ఎంచుకుంటున్నారు.అలాగే ఎన్ ఆర్ ఐ లు కూడా ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపకపోవడం కూడా ఒక కారణం.

ఈ పరిస్థితుల్లో రియల్ ఎస్టేట్ పుంజుకోవాలంటే ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు కలిసి కొన్ని కీలక చర్యలు తీసుకోవాలి. అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలి (TS-RERA, HMDA, GHMC) TS-bPASS ద్వారా కొత్త ప్రాజెక్టులకు త్వరగా అనుమతులు ఇవ్వాలి. LRS, BRS క్లియర్ చేయడంలో వేగం పెంచాలి. GHMC & HMDA అనుమతుల జాప్యం తగ్గించాలి, లేకపోతే ప్రాజెక్ట్ ఖర్చులు పెరిగి ధరలు మరింత పెరుగుతాయి. ఆస్తి పన్నులను తగ్గించాలి. GHMC, HMDA పరిధిలో ఆస్తి పన్నులను స్థిరీకరించాలి (తక్కువ రెంటల్ యీల్డ్ ఉన్న ప్రాపర్టీలపై పన్ను తగ్గించాలి). వెంచర్ల డెవలపర్లకు పన్ను మినహాయింపులు ఇవ్వాలి.కమర్షియల్ ప్రాపర్టీలపై అధిక పన్ను లను తగ్గించి పెట్టుబడిదారులను ఆకర్షించాలి. మౌలిక సదు–పాయాలను మెరుగుపరచాలి. రహదారి, మెట్రో, వర్షపు నీటి కాలువలు, పారిశుద్ధ్య సదుపాయాలను మెరుగుపరిచితే కొత్త ప్రాజెక్టులకు డిమాండ్ పెరుగుతుంది. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు నూతన హబ్లు అభివృద్ధి చేయాలి ORR పక్కన ఉన్న కొత్త పట్టణాలను డెవలప్ చేయాలి). విద్యుత్, నీటి సరఫరా సమస్యలను పరిష్కరించాలి.హౌసింగ్ లోన్స్ & ప్రోత్సాహకాలు అందించాలి. మధ్యతరగతి & ప్రథమ–సమయం కొనుగోలుదారులకు హౌసింగ్ లోన్ రాయితీలు ఇవ్వాలి. అఫోర్డబుల్ హౌసింగ్ ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రత్యేకంగా మద్దతు ఇవ్వాలి. ఐటి మరియు మాన్యుఫాక్చరింగ్ రంగాల విస్తరణకు ప్రోత్సాహం ఉండాలి. దీని కోసం హైదరాబాద్ మాత్రమే కాకుండా, వరంగల్, నిజామాబాద్, ఖమ్మం, మహబూబ్నగర్, కరీంనగర్ వంటి పట్టణాల్లో IT & ఇండస్ట్రీల డెవలప్మెంట్ పెంచాలి. ఐటి ఉద్యోగుల సంఖ్య పెరిగితే, హౌసింగ్ డిమాండ్ కూడా పెరుగుతుంది. అక్రమ నిర్మాణాల నియంత్రణ & వినియోగదారుల నమ్మకం పెంచడం. TS-RERA నిబంధనలను కఠినతరం చేసి, ప్రాజెక్టుల పూర్తి సమాచారాన్ని పారదర్శకంగా చేయాలి. అక్రమ లేఅవుట్లు, ఫేక్ రిజిస్ట్రేషన్లను అరికట్టాలి. ఫ్లాట్ బుక్ చేసే కస్టమర్లకు రియల్ టైమ్ ప్రాజెక్ట్ ట్రాకింగ్ ఫెసిలిటీ కల్పించాలి. ప్రైవేట్–ప్రభుత్వ భాగస్వామ్యాలు ప్రోత్సహించాలి. అఫోర్డబుల్ హౌసింగ్ %ఽ% గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టులకు ప్రైవేట్ డెవలపర్లతో కలిసి ప్రభుత్వ భాగస్వామ్యం పెంచాలి.

ంటల్ హౌసింగ్ స్కీములను ప్రోత్సహించాలి, దీని వల్ల భవిష్యత్తులో రెంటల్ మార్కెట్ మెరుగుపడుతుంది. పెట్టుబడిదారుల కోసం ప్రత్యేక విధానాలు చేపట్టాలి. విదేశీ & నేషనల్ లెవెల్ పెట్టుబడిదారుల కోసం ప్రత్యేక రియల్ ఎస్టేట్ పాలసీ తయారు చేయాలి. హైదరాబాద్ను గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ హబ్గా మార్చేలా బ్రాండ్ ప్రామోషన్ చేయాలి.

ఈ మార్పులు తీసుకొస్తే, తెలంగాణ రియల్ ఎస్టేట్ మళ్లీ బలంగా ఎదుగుతుంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల భాగస్వామ్యం ఉంటే హైదరాబాద్, వరంగల్, ఇతర పట్టణాల్లో రియల్ ఎస్టేట్ బూమ్ తిరిగి రావొచ్చు.ఇవన్ని అంత త్వరగా జరగకపోయినా ,ఈ మార్పుల దిశగా అడుగులు పడితే హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ కోలుకునే అవకాశం ఉంటుంది.

# బీసీలపై కపట ప్రేమ కురిపిస్తున్న రాజకీయ పార్టీలు



బూర్గుపల్లి కృష్ణ యాదవ్
9866170384

■ బిజెపి,కాంగ్రెస్, బి ఆర్ఎస్ పార్టీలు అన్నింటిదీ అదే తీరు ■ గొర్రెలు,బర్రెలు, ఉచిత చేప పిల్లల పంపిణి లతో సామాజిక అభివృద్ధా? ■ స్థానిక ఎన్నికలలో బీసీల రిజర్వేషన్ తగ్గించిన ఘనులు ఎవరు? ■ కులవృత్తుల వారి బతుకులను ఆగం చేసిందెవరు?
■ కులగణన చేస్తామని 2018లో ప్రకటించిన కేంద్ర సర్కారు వెనకడుగు ఎందుకు?
■ బిసీ ల రిజర్వేషన్ అముల చేస్తామని తగ్గిన కాంగ్రెస్ సర్కారు

అధికారం లోకి వస్తే స్థానిక సంస్థల ఎన్నికలలో తమిళనాడు రాష్ట్ర తరహాలో స్థానిక సంస్థల ఎన్నికలలో68శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని2014 లో అసెంబ్లీఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన కెసిఆర్ 2019 జనవరిలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 22.7శాతనికి తగ్గించి కేవలం 18 శాతం అమలుపరిచి బీసీలను రాజకీయంగాఅణిచివేశారు. గొర్రెలు,బర్రెలు, ఉచిత చేప పిల్లల పంపిణి పథకం పేరుతో బీసీ సామాజిక వర్గానికి లబ్ధి చేకూర్చామని గొప్పలు చెపారు తప్ప బీసీల పేదరికం అంతం కాలేదు.

మార్కెట్ కమిటీ పోస్టులలో,వైన్ షాప్ ల టెండర్లలో బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చామని గొప్ప చెబుతున్న కేటీఆర్ అక్కడ ఏమైనా చట్టాలను తయారు చేసే అవకాశం ఉంటుందా అని బీసీ శ్రేణులు ప్రశ్నిస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్నాళ్ళు వార్షిక బడ్జెట్లో బీసీలకు అరకొర నిధులు కేటాయించి మీడియా ద్వారా పత్రిక ల ద్వారా ప్రకటించారు తప్ప బిసి కార్పొరేషన్ బీసీ ఫెడరేషన్లకు చిల్లిగవ్వ కేటాయించకుండా కులవృత్తులను నమ్ముకుని బతుకుతున్న వారి బతుకులు ఆగం చేసిన విషయం బీసీలు ఇంకా మరిచిపోలేదు బీసీ బందు పేరుతో బీసీల ఓట్లను కొల్లగొట్టి మరో మారు అధికారంలోకి రావాలని కలలుగన్నకెసిఆర్ కపట ప్రేమను పసిగట్టిన బీసీలు 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల లో బిసిలు తగిన గుణపాఠం చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురానిబిసి లు అధికారం కోల్పోగానే అసెంబ్లీ ప్రాంగణంలో పూలే విగ్రహం పెట్టాలని,బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఎమ్మెల్సీ కవిత గారు పలికిన పలుకులనుప్రజలు నమ్ముతారనుకోవడం అత్యాశే అవుతుంది.బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఇంట్లో పార్టీ నాయకులతో సమావేశమై బీసీల గొంతుక టిఆర్ఎస్ పార్టీ అని చిత్తసభలలో బీసీలకు కెసిఆర్ తగిన ప్రాధాన్యత కల్పించారని కేటీఆర్ గారు అనడం హాస్యాస్పదం, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడు తూ బీసీల లెక్కలను కాంగ్రెస్ పార్టీ తక్కువ చేసి చూపించిందని బీసీలపై వల్లమాలిన ప్రేమ చూపడం చూస్తుంటే దొంగే దొంగ అన్నట్లుగా ఉంది, విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రభుత్వంలో మండల్ కమిషన్ నివేదికలోని ఒక అంశాన్ని పార్లమెంట్లో ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించినప్పుడు మిత్రపక్షంలో ఉన్న బిజెపి పార్టీ అప్పటి పార్లమెంటు సభ్యులు ఎల్కే అద్వానీ మండల్ కమిషన్ కు వ్యతిరేకంగా రథయాత్ర చేసిన సంగతి, ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ గారు అన్ని విధాల సహకరించిన విషయం కిషన్ రెడ్డి గారికి తెలియనిది కాదు,2021 లో చేపట్టబోయే దేశ జనాభా గణన లో బిసి కులాల గణన చేపడతామని 2018లో పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ గారు ప్రకటించిన సంగతి యావత్ దేశ ప్రజలకు తెలిసిందే!

2019లో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో బంపర్ మెజారిటీతో రెండవసారి అధికారంలోకి వచ్చాక కులాల చిచ్చు రేగుతుంది దేశ సమగ్రతదెబ్బ తింటుందని అప్పటి రక్షణ సహాయ మంత్రి నిత్యంత నిత్యానందరాయ్ ప్రకటిం చినప్పుడు కిషన్ రెడ్డి గారు ఎందుకు మౌనంగా ఉన్నారని బీసీలు ప్రశ్నిస్తున్నారు. సమైక్య రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి హయంలో మైనార్టీ ముస్లిం కులాలను బీసీ జాబితాలో చేర్చి విద్యా ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించినప్పుడు అప్పుడు కిషన్ రెడ్డి గారికి హిందూ బీసీలు గుర్తుకు రాలేదా వచ్చే స్థానిక సంస్థల మరియు మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఇందు బీసీలు గుర్తుకు వచ్చారా ? ఇదంతా ఓటు బ్యాంకు రాజకీయమే కదా!నిజంగా బీసీలపై చిత్తశుద్ధి ఉంటే ఎవరు అడగకముందే రాజ్యాంగ సవరణ చేసి అగ్రకులాలకు విద్యా,ఉద్యోగాలలో 10శాతం ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లు కల్పించిన బిసి ప్రధానితో మాట్లాడి కేంద్రంలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, రాజ్యాంగ సవరణ చేపట్టి 50 శాతం రిజర్వేషన్ల సీలింగ్ విధానాన్ని ఎత్తివేయించాలని, చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేలాదేశ జనాభా గణన లో బీసీ కులాల గణన చేపట్టేలా,కేంద్రంలో బిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసేలా మరియు క్రిమిలేయర్ విధానాన్ని

రద్దు చేసేలాకిషన్ రెడ్డిగారు చొరవ తీసుకొని తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి, ఉద్దేశ శపూర్వకంగా బీసీ జనాభా లెక్కలను తక్కువగా చూయించి, బిసి లనజనాభాను సమాధి చేయాలని చూస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు

ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వపరంగా చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిసి సామాజిక వర్గప్రజలు హెచ్చరిస్తున్నారు

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ప్రజాస్వామ్యం కు అసలు చిరునామా భారత్

కనుమ ఎల్లారెడ్డి,
93915 23027.

ప్రపంచంలోని అన్ని దేశాలలో కంటే భారత్ లోనే ప్రజాస్వామ్యం బలంగా ఉంది. భారత్ లో ప్రజాస్వామ్యం చూసి ఎన్నో దేశాలు నేర్చవలసి ఉంది. నియంతలు ఎక్కువ కాలం నిలదొక్కుకోలేరు. అందుకు ఫాసిజం, నాజిజమే ఉదాహరణ. అసలు నియంతలు భారత్ లో ఉండరు. ఉన్నా ఎక్కువ కాలం మన జాలలేరు. నేడు విశ్వమంతా భారత్ వైపే దృష్టి సారిస్తోంది.

భారత్ వంటి అతి పెద్ద దేశాలలో ప్రజాస్వామ్యం బతికి బట్ట కట్టాలంటే మాటలు కాదు. అందుకు నేతలు కూడా శ్రమించాలి. మరి ముఖ్యంగా ప్రజలు నీతి వర్తనులుగా ఉండాలి. అబ్రహం లింకన్ ప్రజాస్వామ్యం పై చెప్పిన నిర్వచనం

నూటికి నూరు పాళ్ళు భారత్ కు అతికినట్లు సరిపోతుంది. ఆయన మాటలలో "ప్రజల కొసం, ప్రజల వలన, ప్రజల చేత ఎన్నుకోబడినదే అసలు సిసలు ప్రజాస్వామ్యం. ఇక్కడ ప్రజలకే అధికారం ఇవ్వ బడింది. తనకున్న ఓటు హక్కు ద్వారా ప్రజానీకం ప్రభుత్వాలను మార్చివేయగలరు. భారత్ లో ఓటు హక్కు నిర్ణిత వయో పరిమితి అంటే 18 సంవత్సరాలు దాటిన ప్రతి పౌరునకు ఎటువంటి వివక్ష లేకుండా ఇవ్వబడింది. ఇక్కడ చదువు కొలమానం కానే కాదు. ఓటర్ కు వయసే ముఖ్యం. అంటే నిర్ణిత వయసు వచ్చిన తరువాత అతనికి లేక ఆమెకు ఆలోచించే గుణం ఉంటుంది అనేది ఇక్కడ ముఖ్యం. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు ప్రజలు నిశితంగా గమనిస్తారు. అభివృద్ధి, సంక్షేమం గమనిస్తారు. రెండు సమ పాళ్ళ లో ఉంటే అటువంటి ప్రభుత్వం ను ఎన్ను కుంటారు.ఇటీవల ఎన్నికలలో కూడా అదే రుజువైంది. అందుకనే భారత విదేశాంగ మంత్రి జై శంకర్ కూడా భారత్ లో ప్రజాస్వామ్యం ఎప్పుడు విజయవంతం అవుతుంది.

ప్రజాస్వామ్యానికి అసలు చిరునామా భారతే అని చెప్పడం గమనార్హం.మన పొరుగు దేశాలలో ప్రజాస్వామ్యం విఫలం కావటం, ఆర్థిక సంక్షోభం, అస్థిరత చోటు చేసుకోవడం, సాక్షాత్తు ఒక ప్రధాని పై తిరుగు బాటు చేయడం, ప్రధాని నివాసం లోకి చొరబడటం, చివరికి ప్రధాని పలయానం చేయడం చూస్తున్నదే. అటువంటి అమానుష చర్యలు భారత్ లో మచ్చు కైనా కనిపించవు. కారణం ప్రభుత్వం నిబద్ధతతో, కార్య శీలతతో ప్రజానురంజకంగా పని చేయటమే. ఒక ప్రధానిని పదవీ విచ్యుతుని చేయడం అంటే దానికి కొన్ని పద్ధతులు ఉన్నాయి. అంతే కాని ప్రధాని నివాసం లోకి జోర బడటం, చివరకు ప్రధాని పారిపోవటం, దాడి చేయటం హెయమైన చర్య. ప్రజాస్వామ్యం బలంగా లేకపోతే, పాలన సరిగ్గా లేకపోతే ఇటువంటి చర్యలు ఉంటాయి. భారత్ లో ప్రజాస్వామ్యం ఎప్పుడు బలంగానే వుంటుంది. ప్రజలకు అవసరమైన చర్యలు చేపడుతుంది. దానికి ఉదాహరనే 80 కోట్ల మందికి రేషన్ ఉచితంగా ఇవ్వటం.మరియు ప్రజలు ఓటింగ్ లో పాలు పొందడం. మ్యూనిచ్ లో ఇదే విషయాన్ని మన విదేశాంగా మంత్రి చెప్పడం సరైనదే.దాదాపు 70 కోట్ల మంది ఓటింగ్ లో స్వేచ్ఛగా పాల్గొన్నారు. మా ప్రజాస్వామ్యం ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని నిలబడింది. అందుకు ప్రజలకు ధన్యవాదాలు అని అదే సందర్భంలో కొన్ని దేశాలలో ప్రజాస్వామ్యం సవాళ్లు ఎదుర్కొంటున్నది. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితులలో ప్రజలు చూపిన క్రమశిక్షణ ఎన్న దగినది.అంటే ప్రభుత్వానికి, ప్రజలు పూర్తిగా సహకరిస్తున్నట్లే లెక్క. ప్రజలకు లోబడి ప్రభుత్వం, ప్రభుత్వానికి లోబడి ప్రజలు ఉండటం భారత్ చేసుకున్న అదృష్టం. నాటికీ, నేటికీ విశ్వంలో భారతే అసలు, సిసలు ప్రజాస్వామ్యం. అది దేశ ప్రజలందరికి గర్వకారణం....

# నైతిక విలువలు పాటించండి.. ఓటీటీలకు కేంద్రం వార్నింగ్

**రణవీర్ అల్హాబాదియా వ్యాఖ్యల నేపథ్యంలో కేంద్రం నిర్ణయం**

న్యూఢిల్లీ: 'ఇండియాస్ గాట్ లాటెంట్ కార్యక్రమంలో రణ్‌వీర్ అల్హాబాదియా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఐటీ రూల్స్‌ని (2021) కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను ఓటీటీలు, సామాజిక మాధ్యమాలు తప్పనిసరిగా పాటించాలని కేంద్రం హెచ్చరించింది. చిన్నారులకు 'ఏ' రేటెడ్ కంటెంట్ అందుబాటులో లేకుండా చూడాలని ఆదేశించింది. సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ గురువారం ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. 'ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, సోషల్ మీడియాలోని అశ్లీల, అసభ్యకరమైన కంటెంట్లపై ఫిర్యాదులు అందాయి. ఐటీ రూల్స్‌ని (2021) కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను సామాజిక మాధ్యమాలు, ఓటీటీ ప్లాట్‌ఫామ్లు తప్పనిసరిగా పాటించాలి. ఈ నిబంధనలు ఉల్లంఘించే ఏ కంటెంట్ను ప్రసారం చేయకూడదు. వయస్సు ఆధారిత కంటెంట్ అందుబాటులో ఉండాలి. స్వీయ నియంత్రణ కలిగిన ఓటీటీలు నైతిక విలువలను పాటించాలి' అని ఆ ప్రకటనలో పేర్కొంది. ఐజీఎల్లో పాల్గొన్న ఓ వ్యక్తిని తల్లిదండ్రుల గురించి, శృంగారం పైన ప్రశ్నించడంతో ప్రముఖ యూట్యూబర్ రణ్వీర్ అల్హాబాదియాపై తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. అతడి వ్యాఖ్యలపై పలువురు పార్లమెంటు సభ్యులు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. సమయ్ రైనా షోలో రణ్‌వీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. దాంతో అతడిపై పలు రాష్ట్రాల్లో ఎఫ్ఐఆర్లు నమోదయ్యాయి. వాటిపై ఇటీవల యూట్యూబర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్లు అన్నింటినీ క్లబ్ చేయాలని ఓ పిటిషన్లో పేర్కొన్నాడు. విచారణలో భాగంగా సుప్రీంకోర్టు అల్హాబాదియా వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే సామాజిక మాధ్యమాల్లో అశ్లీల కంటెంట్ను నియంత్రిం చడానికి ఏవైనా చర్యలు తీసుకొనే యోచనలో ఉన్నారా..? అని సుప్రీం కేంద్రాన్ని ప్రశ్నించింది. దీనిపై వివరణ ఇవ్వాలని నోటీసులు సైతం జారీ చేసింది.




# ఢిల్లీ 9వ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణం

- సీఎంతోపాటు.. ఆరుగురు మంత్రులుగా ప్రమాణం
- ప్రధాని మోడీ, సహా బీజేపీ, ఎన్డీఏ ప్రముఖులు హాజరు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు అరుదైన గౌరవం




ఢిల్లీ : ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ నాయకురాలు రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. ఆమెతో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా గురువారం ప్రమాణం చేయించారు. ఢిల్లీ 9వ ముఖ్యమంత్రిగా రేఖ గుప్తా.. హిందీలో ప్రమాణం చేశారు. సీఎంతోపాటు.. ఆరుగురు మంత్రులుగా ప్రమాణం చేశారు. పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ, మంజీందర్ సింగ్ సిర్సా, రవీంద్ర ఇంద్రరాజ్, కపిల్ మిశ్రా, ఆశిష్ సూద్, పంకజ్ సింగ్ కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరితో లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా ప్రమాణం చేయించారు. ఢిల్లీలోని రాంలీలా మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, రాజ్ నాథ్ సింగ్, అమిత్ షా సహ పలువురు కేంద్రమంత్రులు, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఇతర ఎన్డీఏ నేతలు హాజరయ్యారు వీరికి అరుదైన గౌరవం దక్కింది. ప్రధాని మోదీ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ను వేదికపై ప్రత్యేకంగా పలకరించారు. అయితే ఈ కార్యక్రమానికి ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్ సైతం హాజరయ్యారు. ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె.. ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ చీఫ్ దేవేంద్ర యాదవ్తో మాట్లాడుతోన్నారు. అందుకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాతోపాటు మీడియాలో వైరల్ అవుతోంది.

ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం 70 స్థానాలుంటే ఏకంగా 48 చోట్ల బిజెపి అభ్యర్థులు ఘన విజయం సాధించారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గడ్డపై ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఓటర్లకు ప్రధాని మోదీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. అద్భుతమైన విజయం తర్వాత ఢిల్లీ సిఎం గా ఎవరికి ఛాన్స్ ఇస్తారనే దానిపై చాలా చర్చలే జరిగాయి. ఫిబ్రవరి 8న ఫలితాలు వస్తే నిన్న రాత్రి వరకూ సిఎం ఎవరనే సస్పెన్స్ కొనసాగింది. చివరికి తొలిసారి ఎంఎల్ఏ గా గెలిచినా రేఖా గుప్తా వైపే బిజెపి అధిష్టానం మొగ్గుచూపించిన విషయం విదితమే.





## రేఖా గుప్తా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆప్ ఎంపీ ప్రత్యక్షం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం స్థానిక రాం లీలా మైదానంలో ఏర్పాటు చేసిన భారీ వేదికపై ఆమె చేత ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సెనా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాతో పాటు ఆ పార్టీ అగ్రనేతలే కాదు.. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు సైతం హాజరయ్యారు. అయితే ఈ కార్యక్రమానికి ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్ సైతం హాజరయ్యారు. ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె.. ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ చీఫ్ దేవేంద్ర యాదవ్తో మాట్లాడుతోన్నారు. అందుకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాతోపాటు మీడియాలో వైరల్ అవుతోంది.

# ఢిల్లీ ప్రభుత్వ కొత్త మంత్రుల శాఖలు



దేశ రాజధాని ఢిల్లీలో ఎట్టకేలకు 27 ఏళ్ల తర్వాత బీజేపీ ప్రభుత్వం తిరిగి కొలువుదీరింది. ఈ క్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రితో పాటు ప్రమాణ స్వీకారణం చేసిన మంత్రుల వివరాలు, వారి శాఖల గురించి ద తెలుసుకుందాం. ముఖ్యమంత్రితో పాటు మరో ఆరుగురు మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. హెూం మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్లో, ఆరుగురు ఎమ్మెల్యేలను మంత్రులుగా చేస్తామని ఇప్పటికే ప్రకటించారు. వారిలో పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ, కపిల్ మిశ్రా, ఆశిష్ సూద్, మంజీందర్ సింగ్ సిర్సా, పంకజ్ కుమార్ సింగ్, రవీందర్ ఇంద్రజ్ ఉన్నారు. అయితే వీరికి తాజాగా శాఖలు కూడా కేటాయించారు.

రేఖా గుప్తా (ముఖ్యమంత్రి) – హెూం, ఆర్థిక, సేవలు, నిఘా, ప్రణాళిక
పర్వేష్ వర్మ (ఉప ముఖ్యమంత్రి) – విద్య, ప్రజాపనులు, రవాణా
మంజీందర్ సింగ్ సిర్సా – ఆరోగ్యం, పట్టణాభివృద్ధి, పరిశ్రమలు
రవీంద్ర కుమార్ ఇంద్రాజ్ – సాంఘిక సంక్షేమం, ఎస్సీ/ఎస్టీ వ్యవహారాలు, కార్మిక
కపిల్ మిశ్రా – నీరు, పర్యాటకం, సంస్కృతి
ఆశిష్ సూద్ – రెవెన్యూ, పర్యావరణం, ఆహారం & పౌర సరఫరాలు
పంకజ్ కుమార్ సింగ్ – చట్టం, శాసనసభ వ్యవహారాలు, గృహ నిర్మాణం

**మంత్రులు ఎంత చదువుకున్నారు?**

రేఖ గుప్తా ప్రభుత్వంలోని ఇద్దరు మంత్రులు పోస్ట్ గ్రాడ్యుయేట్లు, ఇద్దరు గ్రాడ్యుయేట్లు, ఇద్దరు ప్రొఫెషనల్ గ్రాడ్యుయేట్లు. కాగా మంజీందర్ సింగ్ సిర్సా మంత్రివర్గంలో అతి తక్కువ చదువుకున్న మంత్రి. సిర్సా 12వ తరగతి పాస్. ఇద్దరు గ్రాడ్యుయేట్ మంత్రులలో జనక్ పురి నుంచి గెలిచిన ఆశిష్ సూద్, బవానా నుంచి గెలిచిన రవీంద్ర ఇంద్రరాజ్ సింగ్ ఉన్నారు. రవీంద్ర ఇంద్రరాజ్ సింగ్ బి.ఎ. పట్టా పొందగా, ఆశిష్ సూద్ బి.కాం. డిగ్రీ చేశారు. ప్రొఫెషనల్ గ్రాడ్యుయేట్ మంత్రులలో ముఖ్యమంత్రి రేఖ గుప్తా, వికాస్పురి నుంచి గెలిచిన పంకజ్ కుమార్ సింగ్ ఉన్నారు. వృత్తిరీత్యా దంతవైద్యుడైన పంకజ్, బిడిఎస్ డిగ్రీని కలిగి ఉన్నారు. కాగా ముఖ్యమంత్రి రేఖ గుప్తా మీరట్లోని చౌదరి చరణ్ సింగ్ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్బీ పట్టా పొందారు. న్యూఢిల్లీ స్థానం నుంచి అరవింద్ కేజ్రీవాల్ను ఓడించిన ప్రవేశ్ వర్మ, కరవాల్ నగర్ నుండి గెలిచిన కపిల్ మిశ్రా అత్యంత విద్యావంతులైన మంత్రులు. కపిల్ మిశ్రా సోషల్ వర్క్లో ఎంఏ డిగ్రీ చేశారు. కాగా ప్రవేశ్ వర్మ MBA డిగ్రీ పూర్తి చేశారు.

# ఓడిపోయుంటే నా జీవితం దుర్లభమయ్యేది

- తన విజయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు చేశారు
- గత ప్రభుత్వం తనతో అత్యంత దారుణంగా వ్యవహరించిందని ఆరోణలు
- భారత్‌లో ఎవరెవర్నో గెలిపించేందుకు బైడెన్ యత్నం చేసారు
- నాపై హష్ మనీ కేసుతో సహా పలు క్రిమినల్, సివిల్ కేసులు పెట్టారు




వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2024 అధ్యక్ష ఎన్నికల్లో తన విజయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో ఓడిపోయి ఉంటే తన జీవితం దారుణంగా ఉండేదన్నారు. గత ప్రభుత్వం తనతో అత్యంత దారుణంగా వ్యవహరించిందని ఆరోపించారు. మియామీలో నిర్వహించిన ఓ సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

అధ్యక్ష ఎన్నికల్లో ఓడిపోయి ఉంటే తన జీవితం చాలా ఘోరంగా ఉండేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. అంతేకాక.. న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొంటూ జీవితం గడిపే పరిస్థితి వచ్చుండేదన్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు సంతోషంగా ఉందన్నారు. తాజా ఎన్నికల్లో ఓడిపోయి ఉంటే.. తర్వాత పోటీ చేసేందుకు చాలా ధైర్యం కావాలని మరో ప్రశ్నకు బదులిచ్చారు. ఈసందర్భంగా గత ప్రభుత్వం తనపై అత్యంత దారుణంగా ప్రవర్తించిందంటూ ఆరోపణలు చేశారు.

2024 అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్ పై ట్రంప్ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికలకు ముందు ట్రంప్ పోర్న్ స్టార్కు హష్ మనీ కేసుతో సహా పలు క్రిమినల్, సివిల్ కేసులు ఎదుర్కొన్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం ఆయనపై ఉన్న రెండు ఫెడరల్ కేసుల నుంచి ఊరట లభించింది. ఇటీవల హష్ మనీ కేసులో న్యూయార్క్ న్యాయమూర్తి షరతులు లేని డిశ్చార్జిని వర్తింపజేశారు.

## 7 రోజుల్లోగా ఆయుధాలతో లొంగిపోండి

- ప్రజలకు మణిపూర్ గవర్నర్ ఆదేశం..
- అక్రమంగా తీసుకున్న ఆయుధాలు, మందుగుండు సామాగ్రి ప్రజల చెంత
- శాంతిని నెలకొల్పేందుకు గవర్నర్ అజయ్ కుమార్ భల్లా ప్రయత్నం




షిల్లాంగ్ః మణిపూర్‌లో శాంతిని నెలకొల్పేందుకు గవర్నర్ అజయ్ కుమార్ భల్లా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే దోచుకున్న అక్రమ ఆయుధాలు, మందుగుండు సామగ్రిని వారం రోజుల్లోగా తిరిగి ఇచ్చి, లొంగిపోవాలని గురువారం గవర్నర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 20 నుంచి ప్రారంభమయ్యే ఏడు రోజుల్లోపు లోయ, కొండ ప్రాంతాల యువత స్వచ్ఛందంగా వచ్చి చట్టవిరుద్ధంగా తీసుకున్న ఆయుధాలు, మందుగుండు సామగ్రిని సమీపంలోని పోలీస్ స్టేషన్ పోస్ట్ లేదా భద్రతా దళాలకు అందించాలని సూచించారు.

**శాంతి యుతంగా.. :** మణిపూర్లో ఫిబ్రవరి 9న ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ రాజీనామా చేసిన తర్వాత, ప్రస్తుతం రాష్ట్రపతి పాలన కొనసాగుతోంది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి అధికారాలను గవర్నర్కు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మణిపూర్ లో గత 20 నెలలుగా రెండు జాతుల మధ్య కొనసాగుతున్న వైరం కారణంగా అనేక మంది మరణించారు. ఈ పరిస్థితి సీఎం రాజీనామా చేసే వరకు వెళ్లగా, ఇప్పుడు దీనిని తగ్గించేందుకు గవర్నర్ ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పరిస్థితిని శాంతి యుతంగా పరిష్కరించుకోవడానికి, యువత భవిష్యత్తును కాపాడటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ అన్నారు. మన రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కోసం మనమందరం కలిసి పనిచేయాలని ఆయన ప్రజలకు సూచించారు.

**ఇప్పటికీ ఉద్రిక్త పరిస్థితులు :** మణిపూర్ లో దాదాపు రెండేళ్ల నుంచి ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి. మెయిటీ, కుకి జో వర్గాల మధ్య జరిగిన హింస తరువాత రాష్ట్రంలో చాలా కాలం పాటు కర్ఫ్యూ విధించారు. ఆ సమయంలో అనేక మంది పోలీసులు, భద్రతా దళాల నుంచి పలువురు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని దోచుకున్నారు. అవి వారి దగ్గర ఉన్న కారణంగా హింస మరింత పెరుగుతుందని అక్కడి అధికారులు చెబుతున్నారు. గత కొన్నేళ్లుగా మెయిటీ, కుకి జో గ్రూపుల మధ్య జరిగిన జాతి హింసలో 250 మందికి పైగా మరణించగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు.

# భారత ఎన్నికల్లో అమెరికా జోక్యం?

- 21 మిలియన్ డాలర్ల ఫండ్ ఎవరికి ఇచ్చారు
- డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యల వెనుక అంతరార్ధమేమిటి?



వాషింగ్టన్ ః భారత ఎన్నికల్లో మరెవరినో గెలిపించే ప్రయత్నం చేశారా? భారత ఎన్నికల్లో జోక్యం చేసుకోవాలని చూశారా? అంటూ అమెరికా మాజీ అధ్యక్షుడు జోబైడెన్పై ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండియాకు 21 మిలియన్ డాలర్ల ఫండ్ అమెరికా ఎందుకు ఇవ్వాలంటూ ప్రశ్నించారు. దీంతో ఒక్కసారిగా భారత దేశ రాజకీయాల్లో అగ్గి రాజుకుంది. అసలు ఆ ఫండ్స్ ఏంటి? ట్రంప్ వ్యాఖ్యల్లో అర్థం ఏంటో ఇప్పుడు చూద్దాం..

భారత దేశంలో జరిగే ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యం పెంచేందుకు అమెరికా ఎందుకు 21 మిలియన్ డాలర్ల సాయం చేయాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశ్నించారు. తాజాగా ఇండియాకు ఫండ్ టూ బూస్ట్ ఓటర్ టర్న్ అవుట్ ను ఇటీవలె డోజ్ రద్దు చేసింది. అంటే ఇండియాలో ఓటర్ల సంఖ్యను పెంచేందుకు, వారిని ఓటింగ్లో పాల్గొనేలా చేసేందు కోసం అమెరికా 21 మిలియన్ డాలర్ల ఫండ్ ఇస్తుందని, ఇది అమెరికాకు అనవసరపు ఖర్చు, దీన్ని రద్దు చేయాలంటూ అమెరికా డోజ్ (డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ) విభాగం సూచించింది. ఈ డోజ్ ఎలన్ మస్క్ ఆధ్వర్యంలో నడుస్తున్న విషయం తెలిసిందే.

అయితే.. డోజ్ సూచనను ప్రెసిడెంట్ ట్రంప్ సమర్థించారు. అసలు అమెరికా ఎందుకు భారత దేశంలో ఓటర్లు ఓటింగ్లో పాల్గొనేలా అవగాహన కల్పించేందుకు నిధులు ఇవ్వాలి? అమెరికాలో ఎంత మంది ఓటర్లు ఓటింగ్ వేస్తున్నారు? అంటూ ప్రశ్నించారు. భారతదేశం దగ్గర కూడా బాగానే డబ్బులున్నాయి. ప్రపంచంలోనే అత్యధికంగా పన్నులు విధించే దేశాల్లో ఇండియా ఒకటి, అలాగే ఆ దేశం సుంకాలు కూడా అధికంగానే విధిస్తూ ఉంటుంది. అలాంటప్పుడు అమెరికా ఎందుకు వాళ్లకు నిధులు ఇవ్వాలి. భారత ఎన్నికల్లో జోక్యం చేసుకోవడానికా? లేక అక్కడ మరెవరినో గెలిపించేందుకు ప్రయత్నాలు చేశారా అంటూ అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ను పరోక్షంగా ఉద్దేశిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.

భారత ప్రజలు, ప్రధాని మోదీ అంటే తనకు గౌరవం ఉందని, అయినా కూడా ఈ ఓటర్ బూస్టింగ్ ఫండ్స్ ను రద్దు చేస్తామంటూ ట్రంప్ ప్రకటించారు.


అయితే ఇక్కడ విచిత్రకరమైన విషయం ఏంటంటే.. 2024 లోక్ సభ ఎన్నికల్లో భారత్ ఏకంగా 1.35 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు నివేదికలు ఉన్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల కంటే కూడా ఎక్కువ. అ లక్షా 35 వేల కోట్ల రుపాయాల్లో ఎన్నికల నిర్వహణ కోసం(పోలింగ్ సామాగ్రి, సిబ్బంది జీతాలు, సెక్యూరిటీ, ఓట్ వేయాలని ఓటర్లకు కల్పించే అవగాహన కార్యక్రమాలు) ఎన్నికల కమీషన్ పెట్టే ఖర్చు, పోటీలో ఉన్న అభ్యర్థులు పెట్టే ఖర్చు మొత్తం కలిపి ఉంటుంది.

ఇంత భారీగా ఖర్చు పెట్టే ఇండియాకు ఈ 21 మిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో 182 కోట్లు ఏ మూలన సరిపోతాయంటూ కొంతమంది ప్రశ్నిస్తున్నారు. లక్షన్నర కోట్లు ఖర్చు పెట్టే దేశంలో 182 కోట్లతో ఫలితాలను తారుమారు చేసే అవకాశం ఉందా అని కూడా ప్రశ్నిస్తున్నారు. అయితే దీనిపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి అజిత్ మాలవీయ స్పందిస్తూ.. "ఓటర్ల సంఖ్య పెంచేందుకు 21 మిలియన్ డాలర్లా? ఇది భారత ఎన్నికల్లో జోక్యం చేసుకోవడమే అవుతుంది.

దీని వల్ల ఎవరు లాభపడ్డారు? కచ్చితంగా రూలింగ్ పార్టీ అయితే కాదు" అని పేర్కొన్నారు. కాగా, అసలు ఈ "ఫండ్ టూ బూస్ట్ ఓటర్ టర్న్" అంటే ఇండియా ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యం పెంచేందుకు అమెరికా ఎప్పటి నుంచి డబ్బులు ఇవ్వడం ప్రారంభించింది? ఇప్పటి వరకు ఎన్నిసార్లు ఇచ్చిది? అనే ప్రశ్నలకు మాత్రం సమాధానం లేదు.

# విషమంగా పోప్ ఫ్రాన్సిస్ ఆరోగ్యం

- గత కొంత కాలంగా నిమోనియాతో బాధపడుతున్న పోప్
- రెండు ఊపిరితిత్తులు వాపునకు గురయినట్టు సమాచారం




వాషింగ్టన్: తీవ్రమైన నిమోనియాతో బాధపడుతున్న పోప్ ఫ్రాన్సిస్ తాను ఈ యుద్ధంలో గెలువలేకపోవ చ్చంటూ వ్యాఖ్యానించారు. తాను చివరి దశలో ఉన్నానంటూ తన సహాయకులకు తెలిపిన పోప్.. తన తర్వాత ఆ బాధ్యతల్ని స్వీకరించేం దుకు వారసుడి ఎంపిక సన్నాహాలు చేయాల్సిందిగా ఆదేశించారు. 88 ఏళ్ల పోప్ను గతవారం తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో ఆసుపత్రికి తరలించారు. ఆయనకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసిన వైద్యులు.. రెండు ఊపిరితిత్తులలో న్యుమోనియా ఉన్నట్లుగా నిర్ధారించారు. డబుల్ న్యుమోనియా అనేది తీవ్రమైన ఇన్ఫెక్షన్ అని, దీని కారణంగా రెండు ఊపిరితిత్తులు వాపునకు గురవుతాయని తెలుపుతున్నారు. ఈ వాపు కారణంగా శ్వాస తీసుకోవడం మరింత కష్టమవుతుందని అంటున్నారు. ప్రస్తుతానికి పోప్ ఆరోగ్యం నిలకడగానే ఉందంటూ వాటికన్ నుంచి ప్రకటన విడుదలైంది. పోప్ ప్రశాంతంగా నిద్రపోయారని, తెల్లవారుజామున లేచి, అల్పాహారం సైతం తీసుకు న్నారని తెలిపారు. కానీ..ఆయన పూర్తిస్థాయిలో కోలుకుని, పోప్ బాధ్యతల్ని నెరవే ర్చలేరనే ఊహాగానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుతం పోప్ తన చివరి దశలో ఉన్నానని, త్వరగా తన వారసుడిని ప్రకటించాలని కోరుకుంటున్నట్లుగా తెలుస్తోంది. పోప్ ఫ్రాన్సిస్, రోమన్ కాథలిక్ చర్చికి 266వ పోప్. అతని అసలు పేరు జార్జ్ మారియో బెర్గోగ్లియో. 1936 డిసెంబర్ 17న అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్లో జన్మించారు. ఇతను కాథలిక్ క్రిస్టియన్లకు మతగురువుగా వ్యవహరించే పోప్ బాధ్యతల్ని 2013 మార్చి 13న స్వీకరించారు. అంతకు ముందు పోప్ బెనెడిక్ట్ 16 రాజీనామా చేయడంతో ఈ బాధ్యతల్ని స్వీకరించిన పోప్ ఫ్రాన్సిస్ అమెరికా నుంచి ఎంపికైన మొదటి పోప్, మొదటి జెస్యూట్ పోప్, ఫ్రాన్సిస్ అనే పేరును తీసుకున్న మొదటి వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఇతను క్రిస్టియన్లకు ఆధ్యా త్మిక కేంద్రమైన వాటికన్ నుంచి క్రిస్టియారిటీ కోసం పనిచేస్తుంటారు. పోప్ న్యుమోనియాతో పాటు ఆస్తమా బ్రోన్కైటిస్‌తో కూడా బాధపడుతున్నారు. దీంతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడతారు. దాంతో..కార్టిసోన్, యాంటీ బయాటిక్స్ రెగ్యులర్గా తీసుకుంటున్నారు. ఈ దశలో ఆసుపత్రిలో చేరిన పోప్..తాను తిరిగి కోలుకోలేనని తెలపడంతో..మొత్తం క్యాథలిక్ క్రిస్టియన్ సమాజం ఆయన కోసం ప్రార్థనలు చేస్తున్నారు. తమ మతగురువు ఆరోగ్యంగా బయటకు రావాలని కోరుతున్నారు. పోప్ ఫ్రాన్సిస్ శ్వాసకోశ ఇన్ఫెక్షన్ వైరస్లు, బ్యాక్టీరియా దాడి కారణంగా ఆసుపత్రికి చేరినట్లుగా తెలుపగా, అతను కోలుకోవడం ప్రస్తుత పరిస్థితుల్లో క్లిష్టతరమే అంటున్నారు. ముఖ్యంగా బ్రోన్కైటిస్ న్యుమోనియాకు గురైన కారణంగా.. వైద్య పరిస్థితులు క్షీణిస్తున్నట్లు తెలుపుతున్నారు. బ్రోన్కైటిస్ తో వారం రోజుల పాటు ఇబ్బంది పడిన తర్వాత పోప్ ఆసుపత్రిలో చేరినట్లుగా తెలిపిన సహాయకులు.. ఆయన రోమ్లోని జెమెల్లి ఆసుపత్రిలో చేరినట్లు నిర్ధరించారు.

# సిఎం రేఖా గుప్తా ఆన్ డ్యూటీ

- ప్రమాణ స్వీకారం కాగానే నేరుగా సచివాలయానికి
- కొత్త సర్కార్‌కు సవాళ్ల స్వాగతం!
- కొత్త మంత్రివర్గంతో గురువారం సాయంత్రం సమావేశం
- పలు అంశాలపై కీలక చర్చలు జరిపినట్టు సమాచారం
- మంత్రులతో కలిసి యమునా ఘాట్‌లో హారతి
- యమునా నది ప్రక్షాళన పెద్ద సవాల్ గా మారనున్న వైనం
- వాయుకాలుష్యం మరో అతిపెద్ద సమస్య కావటం షురూ

ఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా బాధ్యతలు స్వీకరించారు. ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురి ప్రముఖుల సమక్షంలో ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ఆమె సచివాలయానికి వెళ్లారు. ఆ సమయంలో రేఖా గుప్తా వెంట ఢిల్లీ బీజేపీ ఇన్చార్జ్ బైజయంత్ పండా, అధ్యక్షుడు వీరేంద్ర సచ్దేవా సహా పలువురు పార్టీ నాయకులు ఉన్నారు. వికసిత్ ఢిల్లీ లక్ష్యాన్ని సాకారం చేసేందుకు తమ ప్రభుత్వం ఒక్క రోజు కూడా వృథా చేయదని సీఎం రేఖా గుప్తా తెలిపారు. ప్రజలకు ఇచ్చిన అన్ని వాగ్దానాలను తాము నెరవేరుస్తామని చెప్పారు. కొత్త మంత్రివర్గం గురువారం సాయంత్రం 7 గంటలకు సమావేశమవుతుందని వెల్లడించారు. అనంతరం మంత్రులతో కలిసి యమునా ఘాట్లో హారతి ఇస్తామని పేర్కొన్నారు. ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వానికి అనేక సవాళ్లు స్వాగతం పలుకుతున్నాయి. గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే కీలక ఎన్నికల హామీలను అమలు చేయడం రేఖాగుప్తా సర్కార్కు కత్తిమీద సాములాగే కనిపిస్తోంది. ఇదే సమయంలో రాజధాని నగరాన్ని కొన్నేళ్లుగా పట్టిపీడిస్తున్న కాలుష్య భూతాన్ని తరిమికొట్టడం, మౌలిక వసతుల కల్పన, యమునా నది ప్రక్షాళన బీజేపీ ప్రభుత్వం ముందు అతిపెద్ద సమస్యలుగా ఉన్నాయి.

ఢిల్లీలో 26 ఏళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన బీజేపీ మొదట ఎన్నికల హామీలపై దృష్టిపెడతామని ఇప్పటికే సంకేతాలిచ్చింది. ఢిల్లీలోని ప్రతి పౌరుడి సంక్షేమం, సాధికారత, సమగ్రాభివృద్ధి కోసం పూర్తి నిజాయితీతో, అంకితభావంతో పనిచేస్తానని సీఎం రేఖా గుప్తా ఇప్పటికే ప్రకటించారు. ఈ కోవలో ఎన్నికల హామీల్లో అత్యంత కీలకమైన మహిళలకు ప్రతినెలా 2500 రూపాయలు చెల్లించే పథకాన్ని అమలు చేయాల్సి ఉంది. ఇది బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోలో అత్యంత కీలకమైన పథకం. ఇదే సమయంలో ఆప్ సర్కార్ అమలు చేసిన సంక్షేమ పథకాలన్నింటినీ కొనసాగిస్తామని బీజేపీ ప్రకటించినందున 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాల్సి ఉంది. ఉచితంగా మంచినీటి కనెక్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలి. ఢిల్లీలో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తామని బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందించాల్సి ఉండగా మరో రూ.5 లక్షలు అదనంగా ఖర్చు చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. ఆప్ సర్కార్ తీసుకొచ్చిన మొహల్లా



క్లినిక్ ల్లో అవినీతి జరిగిందని ఆరోపించిన బీజేపీ నేతలు వాటిని ప్రక్షాళన చేస్తామని చెప్పారు. కాలుష్య కాసారంగా మారిన యమునా నదిని ప్రక్షాళన చేయడం, బీజేపీ సర్కారు ముందున్న మరో సవాలు. గత పదేళ్లలో ఆప్ సర్కారు యమునానదిని పట్టించుకోలేదని బీజేపీ విమర్శిస్తూ వచ్చింది. అధికారంలోకి రాగానే యమునానదిని శుద్ధి చేస్తామని ప్రధాని మోదీ సైతం ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు. అయితే ఇప్పటికే అధికార యంత్రాంగం ఆ పనిలో నిమగ్నమైంది. ఢిల్లీలో రహదారులు, మురుగునీటి పారుదల వ్యవస్థ అధ్వానంగా తయారైందని బీజేపీ నేతలు పెద్దఎత్తున ఆప్ సర్కార్ పై విమర్శలు గుప్పించారు. ఫలితంగా ఆయా వ్యవస్థలను చక్కదిద్దాల్సిన బాధ్యత రేఖాసింగ్ సర్కార్పై ఉంది. ఢిల్లీలో వాయుకాలుష్యం అతిపెద్ద సమస్యగా తయారైంది. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యకారక రాజధానుల్లో ఢిల్లీ ఒకటిగా నిలిచింది. ఈ పరిస్థితిలో మార్పు తెచ్చేందుకు సమర్థ విధానాలను అమలుచేయడం సహా ఎలక్ట్రిక్ వాహనాలను పెద్దఎత్తున ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

# పెరిగిన బంగారం, వెండి ధరలు



న్యూఢిల్లీ : దేశంలో బంగారం, వెండి ధరలు పెరిగాయి. బుధవారం 10 గ్రాముల బంగారం ధర రూ.88,970 ఉండగా, గురువారం నాటికి రూ.255 పెరిగి రూ.89,225కు చేరుకుంది. బుధవారం కిలో వెండి ధర రూ.99,540 ఉండగా, గురువారం నాటికి రూ.320 పెరిగి రూ.99,860గా చేరుకుంది. హైదరాబాద్లో పది గ్రాముల బంగారం ధర రూ.89,225గా ఉంది. కిలో వెండి ధర రూ.99,860గా ఉంది. విజయవాడలో పది గ్రాముల పసిడి ధర రూ.89,225గా ఉంది. కిలో వెండి ధర రూ.99,860గా ఉంది. విశాఖపట్నంలో 10 గ్రాముల పుత్తడి ధర రూ.89,225గా ఉంది. కిలో వెండి ధర రూ.99,860గా ఉంది. ప్రొద్దుటూరులో 10 గ్రాముల పసిడి ధర రూ.89,225గా ఉంది. కిలో వెండి ధర రూ.99,860గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం వెండి ధరలు పెరిగాయి. బుధవారం ఔన్స్ గోల్డ్ ధర 2,929 డాలర్లు ఉండగా, గురువారం 11 డార్లు పెరిగి 2940 డాలర్లకు చేరింది. ఔన్స్ సిల్వర్ ధర 32.84 డాలర్లుగా ఉంది.

**పెట్రోల్, డీజిల్ ధరలు**

తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణలో పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా ఉన్నాయి. హైదరాబాద్లో లీటర్ పెట్రోల్ ధర రూ.107.45గా ఉంది. డీజిల్ ధర రూ.95.63గా ఉంది. విశాఖపట్నంలో లీటర్ పెట్రోల్ ధర రూ.108.27గా ఉంది. డీజిల్ ధర రూ.96.16గా ఉంది. ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.94.76గా ఉంటే, డీజిల్ ధర రూ.87.66గా ఉంది.

# సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శనీయుడు

- బంజారా ధార్మిక వ్యాప్తి మహాసంఘ్ సేవలు అభినందనీయం
- కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశ చరిత్రలో గిరిజనులకు ప్రత్యేక స్థానం ఉంది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో విదేశీయులు దండయాత్రనుంచి దేశాన్ని కాపాడే ప్రయత్నంలో ఆదివాసుల పాత్ర కీలకం అని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. గురువారం రవీంద్ర భారతి లో జరిగిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో భాగంగా భోగ్ బందారి హోమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'బంజారా ధార్మిక వ్యాప్తి మహాసంఘ్' ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భోగ్ భండారో హోమంలో భాగస్వామి కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రకృతితో మమేకమై జీవిస్తూ.. ప్రకృతిని కాపాడేందుకు కృషిచేస్తూ.. ఓ ఆదర్శవంతమైన జీవితాన్ని ప్రపంచానికి అందించింది గిరిజనులే. కాలక్రమేణా విదేశీ దురాక్రమణ దారుల కుట్రల కారణంగా బంజారాలు చెల్లాచెదురై, వ్యసనాలకు గురై, మతమార్పిడులు విస్తృతంగా జరుగుతున్న సందర్భంలో.. మహాపురుషుడైన శ్రీ సేవాలాల్ చూపిన మార్గం అత్యంత విలువైనదన్నారు.

బంజారాల సాధికారత అవసరాన్ని, విద్యను అభ్యసించడం, ఐకమత్యంగా ఉండాల్సిన అవసరాన్ని బోధించారు. ధర్మ బద్ధంగా నడుచుకోవడం, ఆధ్యాత్మిక జీవనశైలిని అనుసరించడం.. ప్రకృతిని, సహజ వనరులను కాపాడుకోవాల్సిన అవసరాన్ని సేవాలాల్ మహారాజ్ ఆచరించి చూపించారు. అదే సమయంలో బంజారాలపై జరిగే కుట్రలను తిప్పికొట్టేలా వారిని యోధులుగా తీర్చిదిద్దారు. నిరాడంబరమైన జీవనం, స్వచ్ఛతను అలవర్చుకోవడం, శాఖాహారాన్ని అలవాటు చేసుకోవడం, మహిళలను గౌరవించడం వంటి ఎన్నో బోధనలు శ్రీ సంత్ సేవాలాల్ జీవితం మనకు నేర్పించింది. శ్రీ సంత్ సేవాలాల్ తోపాటు ఆదివాసీల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుల స్ఫూర్తితో.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి నేతృత్వంలో.. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి బంజారాలు, ఆదివాసీల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తోంది. ఇప్పటికే సంత సేవాలాల్ జయంతి ఉత్సవాలను కేంద్రప్రభుత్వం నిర్వహించింది వారి సేవాలని గుర్తించి మహారాష్ట్ర నాగపూర్ ముంబై లో సేవాలాల్ కార్యక్రమాలు భారత ప్రభుత్వం చేసింది భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తాం అని అన్నారు.



బంజారా బాషకు గుర్తింపు ఇవ్వాలి ఆ దిశగా కృషి చేస్తాం అని ఇలాంటివెన్నో మోదీ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి, వారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు మొదలుపెట్టిందన్నారు. భారతదేశపు మూల పురుషులుగా మిమ్మల్ని నిరంతరం గౌరవించుకోవడం మా ప్రభుత్వం బాధ్యత. మీరు కూడా శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ స్పూర్తితో ఐకమత్యంతో ముందుకెళ్తూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవడంతోపాటుగా మతమార్పిడులకు బాధితులు కాకుండా చైతన్యవంతంగా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు.

# వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రాధాన్యత

- రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో ని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని, ప్రణాళికాబద్ధమైన చర్యలకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం అమరావతి లోని సచివాలయంలో మైనారిటీ మంత్రిత్వ శాఖ పేషీ లో మంత్రి ఫరూక్ ను వక్ఫ్ బోర్డు సభ్యులు డాక్టర్ ఆఫీయా, షేక్ ఖాజా తో పాటు పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వక్ఫ్ బోర్డు కు సంబంధించిన పలు అంశాలు, వక్ఫ్ బోర్డు ద్వారా చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక అమలుకు సంబంధించి బోర్డు సభ్యులతో మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ మరియు పరిరక్షణ, మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్యాక్రాంతమైన వక్ఫ్ భూములను స్వాధీనం చేసుకోవడం, ఉన్న భూములను పరిరక్షించుకోవడం పై ఒక ప్రణాళికబద్ధమైన కార్యాచరణ సిద్ధం చేసి మైనారిటీ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో చర్యలు చేపట్టడం జరుగుతున్నదని మంత్రి అన్నారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల కాలంలో మైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా ప్రభుత్వం బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధుల కేటాయింపు చేయడం జరిగిందన్నారు. 2025-2026 ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో కూడా మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం నిధుల కేటాయింపులో అధిక ప్రాధాన్యత ఇవ్వబోతున్నదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

**రంజాన్ మాసం లో ప్రత్యేక వసతులు కల్పించాలి**

రంజాన్ మాసంలో మసీదులు, ఈద్గాలు, దర్గాల వద్ద ప్రత్యేక వసతులు కల్పించాలని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ఎంహెచ్ పిఎస్ నాయకులు కోరారు. గురువారం అమరావతి సచివాలయంలోని మంత్రి పేషీ లో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫారూఖ్ షుబ్లీ తదితరులు మంత్రిని కలిశారు. రాష్ట్ర వ్యాప్తంగా మసీదుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చెయ్యాలని, టిడిపి ప్రభుత్వ హయాంలో అన్ని మసీదులకు మరమ్మత్తుల కొరకు



ప్రతి ఏటా ఇచ్చే రూ.25వేలు మంజూరు చెయ్యాలని, శిక్ష అనుభవిస్తున్న ముస్లిం ఖైదీలకు సహారీ, ఇఫ్తార్ ఏర్పాటు కొరకు జైళ్ల శాఖకు ఆదేశించాలని, ప్రభుత్వం తరపున రంజాన్ ఉత్సవాలు (జష్నే రంజాన్) నిర్వహించాలని కోరారు. వచ్చే బడ్జెట్ లో మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేకంగా రూ.3296 కోట్లు మంజూరు చెయ్యాలని మంత్రిని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ పిఎస్ ఉలేమా వింగ్ అధ్యక్షులు మౌలానా అబ్దుల్ రషీద్, నాయకులు సగీర్, ఖాజా, అర్షద్, భాష తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్ పై కుట్ర జరుగుతోంది

- రక్షణ కల్పించాలని.. ప్రధాని మోడీ కి వైసీపీ లేఖ
- మిర్చి రైతుల పరామర్శ సమయంలో జగన్ కు పోలీస్ భద్రత కరువు
- ఇప్పటి కే గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిసిన వైసిపి నేతలు
- జగన్ కు జెడ్ ప్లస్ సెక్యూరిటీ వర్తిస్తుందంటున్న బొత్స




ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో కొత్త పంచాయితీ మొదలైంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సెక్యూరిటీ తగ్గించారని వైసీపీ ఆరోపిస్తుంటే.. ఎన్నికల కోడ్ ఉందనే విషయం కూడా వైసీపీ అధినేతకు తెలియదా? అని అధికార పక్షం కౌంటర్ ఇస్తోంది. ఇప్పటికే జగన్కు ప్రతిపక్ష హోదాపై కూటమి ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్న వైసీపీ.. ఇప్పుడు భద్రత అంశంపైనా ఏపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తోంది.

మాజీ సీఎం జగన్ గుంటూరు మిర్చి యార్డు పర్యటన సందర్భంగా ఆయనకు భద్రత తగ్గించారనే అంశంపై ప్రభుత్వాన్ని టార్గెట్ చేసింది వైసీపీ. మిర్చి రైతుల పరామర్శ సమయంలో జగన్కు పోలీస్ భద్రత కల్పించకపోవడాన్ని తప్పుబట్టారు. మాజీ సీఎం హోదాలో ఉన్న జగన్కు భద్రత కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని మండిపడ్డారు. ఈ మేరకు గవర్నర్ అబ్దుల్ నజీర్ను కలిశారు. జగన్కు భద్రత కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం అయిందని ఫిర్యాదు చేశారు. కూటమి ప్రభుత్వం కావాలనే జగన్ను ఇబ్బంది పెడుతోందని, ఈ క్రమంలోనే జగన్కు భద్రత కల్పించడం లేదని ఆరోపించారు మాజీమంత్రి బొత్స సత్యనారాయణ. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్కు జగన్ భద్రతకు సంబంధంలేదని ఆయన తెలిపారు. తాము సమాచారం ఇచ్చే గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లామని.. అయినా ప్రభుత్వం భద్రత కల్పించలేదని చెప్పారు. మాజీ సీఎంగా జగన్కు జెడ్ప్లస్ సెక్యూరిటీ వర్తిస్తుందని అన్నారు బొత్స. ప్రభుత్వం కుట్ర తమకు తెలుసని.. జెడ్ప్లస్ భద్రత ఉన్న జగన్ ఎక్కడికి వెళ్తే అక్కడ సెక్యూరిటీ ఉండాలని అన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు భద్రత విషయంలో చంద్రబాబును ఎలాంటి ఇబ్బంది పెట్టలేదన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో కావాలనే రాజకీయం చేస్తోందని మండిపడ్డారు వైసీపీ నేతలు. అయితే వైసీపీ ఆరోపణలకు మంత్రులు కౌంటర్ ఇచ్చారు. జగన్కు భద్రత లేదనడం డ్రామా అని మంత్రి బాలవీరాంజనేయస్వామి అన్నారు. తప్పు చేస్తే ఎవరిపైనైనా కేసులు పెడతారని.. ఎన్నికల కోడ్ అందరికీ వర్తిస్తుందని తెలిపారు. జగన్ ఎమ్మెల్యే మాత్రమే అని.. ఆయన ప్రతిపక్ష నేత కాదని మంత్రి సుభాష్ అన్నారు. జైలు యాత్రలతో ఖైదీలు, వాళ్ల కుటుంబసభ్యుల్లో జగన్కు మంచి క్రేజ్ వచ్చిందన్నారు. జగన్కు లండన్ మందులు వికటించినట్టున్నాయని ఆరోపించారు. జగన్కు భద్రత తగ్గించలేదన్నారు మంత్రి గొట్టిపాటి రవికుమార్. కోడ్ ఉల్లంఘించకూడదనే విషయం జగన్కు తెలియదా? అని ప్రశ్నించారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చినా జగన్కు బుద్ధి రాలేదన్నారు. మిర్చి రైతులపై మాట్లాడే అర్హత జగన్కు లేదన్నారు.

ఇదిలావుంటే, వైఎస్ జగన్కు రక్షణ కల్పించడంలో ఏపీ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాకు వైసీపీ లోక్సభ పక్ష నేత మిథున్ రెడ్డి లేఖ రాశారు. మాజీ సీఎం జగన్కు కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జగన్ గుంటూరు పర్యటనలో భద్రత వైఫల్యం తలెత్తిందని లేఖలో మిథున్రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల వైఎస్ జగన్ నివాసం వద్ద కొన్ని ఘటనలు జరిగాయన్న వివరించిన మిథున్ రెడ్డి. ఇవి కుట్రలో భాగంగా జరుగుతున్న ఘటనలని లేఖలో సూచించారు. వైఎస్ జగన్ ప్రాణాలకు ముప్పు తెచ్చే విధంగా భద్రత వైఫల్యం కనిపిస్తోందన్న ఆయన, కూటమి ప్రభుత్వం విధానాల వల్ల మాజీ సీఎం జగన్ ప్రాణాలకే ముప్పు ఉందని లేఖలో మిథున్రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటివరకు జగన్ విపక్ష నేత హోదాపై ఏపీ రాజకీయాల్లో చర్చ జరుగుతుండగా.. తాజాగా ఆయనకు సరైన భద్రత కల్పించడం లేదని వైసీపీ ఆరోపించడంతో రాజకీయంగా కొత్త చర్చకు తెరలేచింది. మరి ఈ వ్యవహారంపై రాజకీయ రగడ ఎంతవరకు వెళుతుందో చూడాలి.

# రైతుల్ని మోసం చేసిన జగన్

- ఇప్పుడు దొంగ ఏడుపులు ఏడుస్తున్నాడు
- ఏపీలో 5 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు
- ఇప్పటికే మిర్చి రైతుల కోసం కేంద్రానికి వినతులు
- శుక్రవారం స్పష్టమైన సమాచారం రానుంది
- రైతులను ఆదుకొంటాం తేల్చి చెప్పిన సీఎం చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రైతులను ఆదుకొంటామని.. వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. ఆ క్రమంలో కేంద్రం ఎదుట కొన్ని ప్రతిపాదనలు ఉంచామని చెప్పారు.

ఈ అంశంపై సమీక్ష చేసి.. ఏ విషయం శుక్రవారం చెబుతారని తెలిపారని ఆయన పేర్కొన్నారు. రైతులకు న్యాయం చేయాలని కేంద్రాన్ని తాము కోరినట్లు తెలిపారు. ఏపీలో 5 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు అవుతోందని వివరించారు. ఎప్పుడూ లేనంతగా ఈ ఏడాది ధరలు పడిపోయాయన్నారు. డిమాండ్ తగ్గిపోవడంతో రైతులు నష్టపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవాలని కేంద్రమంత్రిని తాము కోరామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే మిర్చి ఎగుమతులను ప్రోత్సహించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని చెప్పారు. ఇక ధరల స్థిరీకరణ కోసం ఆలోచన చేస్తున్నామన్నారు. అందుకోసం కేంద్ర వాణిజ్య శాఖతో సంప్రదింపులు చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం సేకరించాలంటే కొన్ని సమస్యలు ఉన్నాయని చెప్పారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసేలా పని చేస్తున్నామన్నారు. ఇక బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహకారం కోరామని చెప్పారు. అందులోభాగంగా కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్తో తాను చర్చించినట్లు పేర్కొన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్ట్తోపాటు జల్జీవన్ మిషన్ గురించి సైతం తాను మాట్లాడానన్నారు. గత వైసీపీ ప్రభుత్వం జల్జీవన్ మిషన్ను సరిగా ఉపయోగించుకోలేదని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు విమర్శించారు. గత ప్రభుత్వ విధానాల వల్ల.. జల్జీవన్ మిషన్ కింద రూ.27 వేల కోట్లే వస్తోందని.. కానీ ఇంకో రూ.54 వేల కోట్లు కావాల్సి ఉందన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు.. ఈ రోజు కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శితో సమావేశమయ్యారు. ఏపీ మిర్చి రైతుల సమస్యలపై ఆయనకు సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో.. రైతులు నష్టపోతున్నారని ఆయనకు సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో వారిని ఆదుకోవాలని కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శిని సీఎం చంద్రబాబు కోరారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజకీయం చేయాలని వైఎస్ జగన్కు సీఎం చంద్రబాబు చురకలంటించారు. వైఎస్ జగన్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నా జగన్ గుంటూరు వెళ్లారని గుర్తు చేశారు. ఈసీ ఆదేశాలను కూడా జగన్ పట్టించుకోలేదని చెప్పారు. కోడ్ ఉల్లంఘించి.. జగన్ మిర్చి యార్డుకు వెళ్లారని చెప్పారు. కోడ్ ఉన్నందున రావడానికి వీల్లేదని పోలీసులు సైతం ఆయనకు తెలిపారన్నారు. రావొద్దని ముందే చెప్పినా మిర్చి యార్డుకు వెళ్లి.. తనకు భద్రత కల్పించ లేదని వైఎస్ జగన్ అంటున్నారని వ్యంగ్యంగా అన్నారు. ఎన్నికల సంఘం కంటే.. వైఎస్ జగన్ గొప్పవారు కాదని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# రైతులకు ఇచ్చిన హామీలు ఏవి?

**యూపీ బడ్జెట్పై అఖిలేష్ యాదవ్ కీలక వ్యాఖ్యలు..**



లక్నో: ఉత్తర్ప్రదేశ్ యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం 2025-2026 ఆర్థిక సంవత్సరానికి రూ. 8 లక్షల 8 వేల 736 కోట్ల 6 లక్షల బడ్జెట్ను గురువారం సమర్పించింది. ఇది 2024-2025 సంవత్సరపు బడ్జెట్ కంటే 9.8 శాతం ఎక్కువ కావడం విశేషం. అయితే ఈ బడ్జెట్పై ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి సంబంధించి అనేక హామీలు ఇచ్చినప్పటికీ, అవన్నీ నెరవేరలేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు పెరిగిపోతున్నాయి తప్ప, రైతుల సమస్యలు మాత్రం అలాగే ఉంటున్నాయని అఖిలేష్ విమర్శించారు. ఈ క్రమంలో రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీల గురించి ప్రస్తావించారు అఖిలేష్ యాదవ్. బీజేపీ తన మ్యానిఫెస్టోలో రాబోయే ఐదు సంవత్సరాల్లో రైతులకు నీటిపారుదల కోసం ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చింది. కానీ ఈ హామీ నెరవేర్చలేదని అఖిలేష్ యాద వ్ అన్నారు. మరోవైపు సర్దార్ వల్లభాయ్ పటేల్ వ్యవసాయ మౌలిక సదుపాయాల మిషన్ కోసం రూ. 25 వేల కోట్లను కేటాయించడం. ఈ నిధుల ద్వారా రైతుల మౌలిక సదుపాయాలు మెరుగుపడే అవకాశం ఉన్నప్పటికీ, ఈ హామీ కూడా పూర్తిగా అమలు కాలేదని అఖిలేష్ అన్నారు.

**కనీస మద్దతు ధర :** అంతేకాదు రైతుల సహాయం కోసం కేంద్ర ప్రభుత్వం టమోటాలు, బంగాళాదుంపలు, ఇతర కూరగాయలకు కనీస మద్దతు ధర ఇస్తామని హామీ ఇచ్చింది. ఈ పథకానికి వేల కోట్ల నిధులను కేటాయించామని బీజేపీ ప్రకటించింది. కానీ ఈ పథకం ఇంకా అమల్లోకి రాలేదని అఖిలేష్ గుర్తు చేశారు. అంతేకాదు గత కొన్ని సంవత్సరాలుగా రైతుల సంక్షేమానికి సంబంధించి తీసుకున్న చర్యలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేకపోయాయని ఆరోపించారు.

**జనాభా పరంగా టాప్..** ఈ క్రమంలో రైతుల సంక్షేమం గురించి మాట్లాడిన బీజేపీ, వారు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు అఖిలేష్. జనాభా పరంగా దేశంలోనే అతిపెద్ద రాష్ట్రం యూపీ. విస్తీర్ణం పరంగా నాల్గో స్థానంలో ఉంది. కానీ తలసరి ఆదాయం పరంగా మాత్రం యూపీ టాప్ 10లో లేదని విమర్శలు చేస్తున్నారు. జనాభా పరంగా దేశంలో చివరి స్థానంలో ఉన్న సిక్కిం, తలసరి వార్షిక ఆదాయం పరంగా మొదటి స్థానంలో ఉందని నివేదికలు చెబుతుండటం విశేషం.

# మిర్చి ధర పతనంపై కేంద్రమంత్రితో మాట్లాడా... రైతులను ఆదుకుంటాం.

- అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గడంతోనే ధర పతనం
- పోలవరం పురోగతి, కేంద్రసాయంపై జలశక్తి మంత్రితో చర్చించాం
- పోలవరం నీళ్లు బనకచర్లకు తీసుకెళ్లేందుకు కేంద్రసాయం కోరాం
- వృధాగా సముద్రంలోకి పోయే నీటినే మేం ఉపయోగించుకుంటున్నాం
- ఢిల్లీలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మిర్చి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ధర పతనంపై కేంద్రంతో మాట్లాడాం. ఎప్పుడూ లేని విధంగా ఈ సారి రేట్లు పడిపోయాయి. గతంలో అంతర్జాతీయ మార్కెట్ బాగుండటంతో రైతులకు మంచి ధర వచ్చిందన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గడంతో ధరలు పడిపోయాయి. మిర్చి రైతుల సమస్యలను కేంద్రమంత్రి శివరాజ్సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లాం. కేంద్రమంత్రి పర్యటనలో ఉన్నందున వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల సమస్యలను వివరించాం. శుక్రవారం అధికారులతో కేంద్రమంత్రి సమీక్షిస్తారు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మిర్చి ధర పతనంపై సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి శివరాజ్సింగ్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్తో సమావేశమయ్యారు.

**రైతులను ఆదుకోవాలని కేంద్రాన్ని కోరాం**

ఈ యేడాది 12 లక్షల మెట్రిక్ టన్నులు మిర్చి సేకరించాల్సి ఉంది...ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి మార్కెట్కు వచ్చింది. దాదాపు 5 లక్షల ఎకరాల్లో ఈ యేడాది రాష్ట్రంలో మిర్చి సాగైంది. ఎప్పుడూ లేనంతగా రేట్లు పడిపోయాయి. ఎట్టి పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాలని కేంద్రాన్ని కోరాం. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద 25 శాతం మాత్రమే ఇస్తారు. సాగు ఖర్చులను లెక్కలు వేసి ధరలు నిర్ణయించాలి. అవన్నీ సరిచేయాలని కేంద్రమంత్రిని కోరాం. దీనిపై శుక్రవారం సమావేశమై చర్చించిన తర్వాత స్పష్టత ఇస్తామని కేంద్రమంత్రి చెప్పారు. ఏ విధంగానైనా రైతులను ఆదుకోవడం ముఖ్య ఉద్దేశం. శనివారం వ్యాపారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులతో మాట్లాడి ధరల పతనానికి కారణాలు తెలుసుకుంటా. ఇప్పటికే కేంద్రానికి 3 సార్లు లేఖలు రాశాం. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా అధికారులు వచ్చి కేంద్ర అధికారులతో మాట్లాడారు. మా ప్రధాన ఉద్దేశం మిర్చి రైతులను ఆదుకోవాలని కోరడానికి ఢిల్లీకి వచ్చాం. రైతులు నష్టపోకుండా ఏం చేయాలో చేస్తాం.

**రైతులను పట్టించుకోని వీరు మాట్లాడుతున్నారు**

పంటలకు సంబంధించి ధరలు ఒక్కోసారి తగ్గుతాయి... ఒక్కోసారి పెరుగుతాయి. రైతులకు గతంలో ఏమీ చేయలేని వారు ఇప్పుడొచ్చి మాట్లాడుతున్నారు. 2019కి ముందు ధరలు తగ్గితే దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.138 కోట్లు విడుదల చేసి మిర్చి రైతులను ఆదుకున్నాం. మళ్లీ డబ్బులివ్వబోయేది ఎన్డీయేనే. బాధ్యత లేకుండా మిర్చి యార్డులోకి వెళ్లారు. ఎన్నికల కోడ్ అన్ని రాజకీయ పార్టీలకు వర్తిస్తుంది. కానీ పోటీలో మేం లేం కాబట్టి మాకు వర్తించదని చెప్తున్నారు. ఎన్నికల కమిషన్ వెళ్లొద్దని చెప్పినా వినకుండా వెళ్లారు. ఇల్లీగల్ పనులు చేసి సెక్యూరిటీ కావాలని అడిగారు. మీరు చేసే ఇల్లీగల్ పనులకు పోలీసులు రక్షణగా ఉండాలా? నేరాలు చేస్తుంటే మీ వెనక పోలీసులు రావాలా?

**జల్ జీవన్, పోలవరంపై చర్చ**

జలశక్తి శాఖమంత్రి సీఆర్ పాటిల్ను కూడా కలిసి జల్ జీవన్ మిషన్, పోలవరంపై చర్చించాం. పోలవరం పనులు సజావుగా సాగుతున్నాయి. 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నదుల అనుసంధానంపైనా చర్చించాం. సముద్రంలోకి వృథాగా వెళ్లే నీరు ఉపయోగించుకుంటే రాష్ట్రంలో కరవు లేకుండా ఉంటుంది. పోలవరం నుంచి బనకచర్ల నీళ్లు తీసుకెళ్లేందుకు కేంద్ర సహకారం కోరాం. దీనిపై అధ్యయనం చేయడానికి కేంద్ర ప్రతినిధులు కూడా రాష్ట్రానికి వస్తారు. జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికీ కుళాయి నీటిని అందించాలన్నది లక్ష్యం. కానీ గత ప్రభుత్వం ఈ పథకాన్ని ఒక్కశాతం కూడా ఉపయోగించుకోలేదు. రాష్ట్రానికి రూ. 27 వేల కోట్లను కేంద్రం మంజూరు చేసింది. పైపులైన్ల ద్వారా కాకుండా బోరు బావుల ద్వారా ఇస్తామని చెప్పారు. కేంద్రం ఇచ్చిన రూ.50 వేల కోట్ల నిధులను యూపీ ఖర్చు చేసింది. గుజరాత్లో ఇంటికంటికీ కుళాయి ద్వారా నిరంతరంగా నీళ్లు ఇస్తున్నారు. కేంద్రం ఈ పథకాన్ని మళ్లీ నిబంధనలు మార్చి 2028కి పనులు పూర్తి చేయాలని సమయం పెంచింది. దీని ప్రకారం గతంలో కేటాయించిన రూ.27 వేల కోట్లు మాత్రమే వస్తాయి. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో కుళాయి ద్వారా నీరివ్వాలంటే అదనంగా రూ.54 వేల కోట్లు అవసరం. దీనిపై కూడా కేంద్రంతో మళ్లీ సంప్రదిస్తాం. ప్రస్తుతం రూ.27 వేల కోట్లకు డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రాన్ని నిధులు కోరతాం.

**తప్పుడు విధానాలతో ప్రజలకు నష్టం**

గత ప్రభుత్వం అవలంబించిన తప్పుడు విధానాల వల్ల ప్రజలు ఏ విధంగా నష్టపోతారో ఈ జల్ జీవన్ మిషన్ ఒక ఉదాహరణ. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను ఐదేళ్ల పాటు నిర్వీర్యం చేశారు. వాటిల్లో కొన్ని పథకాలకు మేము వచ్చాక మ్యాచింగ్ గ్రాంట్ కేటాయించి నిధులు ఖర్చు చేసి యూసీలు ఇచ్చాం. కేంద్రం ఇచ్చే పథకాలు ఉపయోగించుకుంటే రాష్ట్రానికి ఎంతో మంచి జరుగుతుంది. కానీ గత ప్రభుత్వ చేతకాని పాలన వల్ల సమస్యలు వచ్చి పడ్డాయి... వాటిని పరిష్కరించుకుంటూ ముందుకెళ్తున్నాం.

**సముద్రంలో కలిసే నీటినే వాడుకుంటున్నాం**

నదులు ప్రవహించే వరుసలో చూసుకుంటే ఏపీ చిట్టచివర ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో నేను 9 ఏళ్లు సీఎంగా ఉన్నప్పుడు అనేక ప్రాజెక్టులు పూర్తి చేసి తెలంగాణకు నీళ్ళందించాం. ఇప్పుడు సముద్రంలోకి వెళ్లే నీరు ఉపయోగించుకోవాలని చూస్తున్నాం. వృధాగా సముద్రంలోకి పోయే నీటిని ఏపీ ఉపయోగించుకునే అవకాశం ఉంది. వాటినే వాడుకుంటున్నాం. రాజకీయం అంటే ప్రజల సమస్యల కోసం పని చేయడం రాజకీయం అవుతుంది. ఏపీలో ఎన్డీయే చిత్తశుద్ధితో పని చేస్తోంది.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

# ఆప్కో, కో ఆప్టెక్స్ మధ్య ఎంవోయూ

- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
- చేనేత వస్త్రాల విక్రయాల పెంపే లక్ష్యంగా ఎంవోయూ
- ఆప్కో, కో ఆప్టెక్స్ షోరూమ్ ల్లో ఇరు రాష్ట్రాల చేనేత వస్త్రాల విక్రయాలు
- ఒప్పందంతో నేతన్నలకు ఎంతో మేలు : మంత్రి సవిత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్రంలో తయారవుతున్న చేనేత ఉత్పత్తులకు విస్తృతమైన మార్కెటింగ్ కల్పించే లక్ష్యంలో భాగంగా తమిళనాడు ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకోనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. చేనేత కార్మికులకు 365 రోజుల పాటు పని కల్పిస్తూ...వారు ఆర్థికంగా, సామాజికంగా గౌరవ ప్రదమైన జీవనం సాగించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చేనేత ఉత్పత్తుల అమ్మకాలకు మార్కెటింగ్ ను విస్తరించే పనిలో పడ్డామన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రానికి ఆప్కోను తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్ తో ఎంవోయూ చేసుకోవాలని నిర్ణయించామన్నారు. తమిళనాడుకు చెందిన చేనేత, జౌళి శాఖ మంత్రి ఆర్.గాంధీ, తన సమక్షంలో విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్ లో ఆప్కో, కో ఆప్టెక్స్ ఎండీలు శుక్రవారం ఈ మేరకు ఒప్పందం చేసుకోనున్నట్లు తెలిపారు. ఈ ఎంవోయూతో రెండు చేనేత ఏజెన్సీలు తమ ఉత్పత్తులను కలిపి విక్రయాలు చేసుకునే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. కో ఆప్టెక్స్ కు చెందిన చేనేత వస్త్రాలైన డబుల్ క్లాత్ బెడ్షీట్లు (కింగ్ సైజు), టర్కీ టవల్స్ (బ్లీచ్డ్ మరియు డైడ్), దోర్మాట్లు, ఆరని సిల్క్ చీరలు, పళని టై, డై చీరలను ఆప్కో షో రూమ్ ల్లో విక్రయిస్తామన్నారు. మన రాష్ట్రానికి చెందిన మంగళగిరి కాటన్, జారి చీరలు, రాజమండ్రి కాటన్ చీరలు, బందర్ కాటన్ చీరలు, వెంకటగిరి కాటన్ చీరలు, మాధవరం కాటన్ చీరలు, సిల్క్ చీర వంటి చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ కు షోరూమ్ ల్లో విక్రయిస్తారన్నారు. ఈ ఎంవోయూతో చేనేత వస్త్రాల అమ్మకాలు గణనీయంగా పెరగనున్నాయని, ఏపీ చేనేత ఉత్పత్తులు కో ఆప్టెక్స్ తో కలిసి ప్రపంచ మార్కెట్ లోకి వెళ్లబోతున్నాయని మంత్రి వెల్లడించారు.

ఆప్కో, కో ఆప్టెక్స్ చేనేత ఉత్పత్తులు ఒకే షోరూమ్ లో లభ్యం కావడంతో, వినియోగదారుడు తనకు కావాల్సిన, నచ్చిన వస్త్రాలను ఒకే దగ్గర కొనుగోలు చేసుకునే సౌలభ్యం కలుగుతుందన్నారు. రాష్ట్రంలో చేనేత కార్మికులకు మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పించడంలో కో ఆప్టెక్స్ తో చేసుకోబోయే ఎంవోయూ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఇతర రాష్ట్రాల చేనేత సంస్థలతో కూడా ఎంవోయూలు చేసుకోనున్నట్లు మంత్రి వెల్లడించారు. తమ లక్ష్యం చేనేత కార్మికుల ఆర్థిక వృద్ధితో పాటు చేనేత రంగంలో ఏపీని అగ్రగామిగా నిలపడమేనని స్పష్టంచేశారు. ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్తను తయారు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి సవిత తెలిపారు.



# ఢిల్లీ నాలుగో మహిళా సీఎం

**రేఖా గుప్తా ఢిల్లీకి నాలుగో మహిళా ముఖ్యమంత్రిగా సేవలు అందించనున్నారు. గతంలో బీజేపీ నుంచి సుష్మా స్వరాజ్, కాంగ్రెస్ తరపున షీలాదీక్షిత్, ఆమ్ ఆద్మీ నుంచి అతిశీ ముఖ్యమంత్రులుగా పనిచేశారు. నాలుగో మహిళా ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా గురువారం ప్రమాణ స్వీకారం చే శారు. . రేఖా గుప్తాకు సంబంధించిన వివరాలలోకి వెళితే..**

**బాధ్యతలు స్వీకరించిన రేఖాగుప్తా**
**తొలిసారి ఎమ్మెల్యే అయినా వరించిన అదృష్టం**
**కలిసొచ్చిన ఆర్ఎస్ ఎస్, ఏబీవీపీ నేపథ్యం**

లోకమంతా ఒకటి అనుకుంటే.. బీజేపీ అధిష్టానం మాత్రం మరొకటి తలుస్తుంది. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్ సీఎంల ఎంపిక విషయంలో బీజేపీ ఇలానే చేసింది. తాజాగా ఢిల్లీ సీఎం ఎంపిక విషయంలోనూ బీజేపీ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది బీజేపీ శాసనసభా పక్షం సీఎంగా రేఖా గుప్తాను ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అధిష్టానం ముందుగానే నిర్ణయించిన రేఖా గుప్తా పేరును కేంద్ర పరిశీలకులు శాసనసభాపక్ష సమావేశంలో ప్రతిపాదించారు. దీనిపై పార్టీ ఎమ్మెల్యేలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. దీంతో

## రేఖా గుప్తా వ్యక్తిగత, రాజకీయ జీవితం

రేఖా గుప్తా హర్యానాలోని జింద్ జిల్లాలో 1974 లో జన్మించారు. ఆ జిల్లాలోని నంద్ గడ్ గ్రామం ఆమె స్వస్థలం. ఆమె చిన్నపుడే తండ్రికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగం రావడంతో కుటుంబంమొత్తం డిల్లీకి షిఫ్ట్ అయ్యారు. అక్కడే రేఖాగుప్తా విద్యాభ్యాసం సాగింది.డిల్లీ యూనివర్సిటీ పరిధిలోని దౌలత్ రామ్ కాలేజీలో బీకాం పూర్తిచేసారు రేఖా గుప్తా. ఇలా డిగ్రీ చదువుతున్న సమయంలోనే బిజెపి విద్యార్థి విభాగం ఏబివిపిలో చేరారు. ఇలా ఓవైపు బాగా చదువుతూనే మరోవైపు విద్యార్థి సమస్యలపై పోరాటం చేసేవారు. డిగ్రీ తర్వాత మేరఠ్ లోని చౌదరి చరణ్ సింగ్ విశ్వవిద్యాలయం నుండి న్యాయశాస్త్రం పట్టా పొందారు.
స్టూడెంట్ నుండి లాయర్ గా మారిన ఆమె స్టూడెంట్ యూనియన్ నుండి రాజకీయ నాయకురాలిగా మారారు. ఇలా 2007 లో రేఖా గుప్తా పితంపుర మున్సిపల్ కౌన్సిలర్ గా మొదటిసారి పోటీచేసి విజయం సాధించారు. దక్షిణ డిల్లీ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ గా కూడా పనిచేసారు. ఇలా అంచెలంచెలుగా రాజకీయాల్లో ఎదుగుతూ శాలిమార్ బాగ్ ఎమ్మెల్యే సీటును దక్కించుకున్నారు. 2015 లో మొదటిసారి శాలిమార్ బాగ్ నుండి ఎమ్మెల్యేగా పోటీచేసే అవకాశం రేఖా గుప్తా కు దక్కింది... కానీ ఆమె గెలవలేకపోయింది. తర్వాత 2020 లో కూడా బిజెపి నుండి అదే నియోజకవర్గంలో పోటీచేసారు.. అప్పుడు కూడా పరాభవం తప్పలేదు. చివరకు 2025 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మొదటిసారి విజయం సాధించారు. మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ఆమెకు అనూహ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పదవే దక్కింది.







బీజేపీ ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేస్తారు. బీజేపీలో సీనియర్ నాయకురాలుగా ఉన్నప్పటికీ గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం లేదు. ఆమెనే సిఎం పదవికి ఎంపిక చేసిందంటే ఆశ్చర్యం కలగక మానదు.
ఈ ఏడాది ఢిల్లీ శాసనసభ ఎన్నికలు జరగడానికంటే ముందు ఆప్ నుంచి సీఎంగా అతిషి ఉన్నారు. ఆమె మహిళకావడంతో.. ప్రస్తుతం బీజేపీ కూడా మహిళా అభ్యర్థికే ఢిల్లీ సీఎం పీఠం అప్పగించాలనే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతకుముందు కాంగ్రెస్ నుంచి షీలాదీక్షిత్ వరుసగా మూడుసార్లు ఢిల్లీ సీఎంగా పనిచేశారు. మరోవైపు దేశంలో ఎక్కువ రాష్ట్రాల్లో బీజేపీ సీఎంలు ఉన్నా.. ఏ రాష్ట్రంలోనూ మహిళా సీఎం లేరు. దీంతో ఢిల్లీలో మహిళా సీఎం వైపు బీజేపీ మొగ్గుచూపినట్లు తెలుస్తోంది.

**వృత్తిపరమైన ప్రయాణం**

ఆమె అఫిడవిట్ ప్రకారం, ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఎన్నికైన రేఖ గుప్తా ఒక ప్రొఫెషనల్ మరియు షేర్ ట్రేడింగ్ ద్వారా ఆదాయంతో పాటు ఎఫ్డి లు మరియు బ్యాంకు పొదుపుల నుండి వడ్డీ ఆదాయం కూడా కలిగి ఉన్నారు. ఆమె బాల్యంలో, పాఠశాలలో ఉన్నప్పుడు, రేఖ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విద్యార్థి విభాగం, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తో సంబంధం కలిగి ఉంది. తరువాత, ఢిల్లీ విశ్వవిద్యాలయంలో చదువుతున్న సమయంలో, ఆమె దౌలత్ రామ్ కళాశాలలో కార్యదర్శి పదవికి జరిగిన ఎన్నికల్లో విజయవంతంగా పోటీ చేసింది. 1995-96లో, ఆమె ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం ఎన్నికలకు పోటీ చేసి అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. తన విద్యను పూర్తి చేసిన తర్వాత, రేఖ గుప్తా 2003-04లో బిజెపి యువజన విభాగం, భారతీయ జనతా యువ మోర్చా ఢిల్లీ యూనిట్లో చేరి దాని కార్యదర్శిగా పనిచేశారు. 2004 నుండి 2006 వరకు, ఆమె బిజేవైఎం జాతీయ కార్యదర్శి బాధ్యతను చేపట్టారు.
2007లో, ఆమె ఉత్తర పితంపుర నుండి కౌన్సిలర్గా ఎన్నికయ్యారు. 2007 మరియు 2009 మధ్య, ఆమె ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (%వీజణ%)లో రెండు సంవత్సరాలు మహిళా మరియు శిశు సంక్షేమ కమిటీ చైర్పర్సన్గా పనిచేశారు. 2009లో, ఆమె ఢిల్లీ %దీజూ% మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. 2010లో, బిజెపి ఆమెకు పార్టీ జాతీయ కార్యనిర్వాహక కమిటీ సభ్యురాలిగా బాధ్యతను అప్పగించింది. ఆమె 2012లో వార్డ్-54, ఉత్తర పితంపుర నుండి కౌన్సిలర్గా తిరిగి ఎన్నికయ్యారు.

## రేఖా గుప్తా ఆస్తిపాస్తులు



డిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఇప్పటివరకు చాలా సాధారణ జీవితం గడిపారు. ఆమె గత దశాబ్దకాలంగా డిల్లీ రాజకీయాల్లో చాలా కీలకంగా వ్యవహరిస్తున్నారు... ఇప్పటి పలు పదవుల్లో పనిచేసారు. కానీ ఆమెవద్ద ఇప్పటికీ సొంత కారు లేదు... భర్త మనీష్ గుప్తా పేరుతో ఉన్న కారునే వాడుతున్నారు. అదికూడా కేవలం 4 లక్షల విలువచేసే మారుతి ఎక్స్ ఎల్ 6 కారు. రేఖా గుప్తా ఆస్తిపాస్తుల విషయానికి వస్తే స్థిరచరాస్తుల విలువు రూ.5.31 కోట్లు. ఆస్తులే కాదు అప్పులు కూడా బాగానే ఉన్నాయి. ఈమెకు రూ.1.20 కోట్ల అప్పులు ఉంటాయి. ఇన్ కమ్ ట్యాక్స్ కు సమర్పించిన వివరాల ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈమె ఆదాయం కేవలం రూ.6.92 లక్షలు

**స్థిరాస్తులు:** రూ. 5.31 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నాయి.

**చరాస్తులు:** రూ. 1,48,000 నగదు., రూ. 72.94 లక్షల బ్యాంకు డిపాజిట్లు.ఎ వివిధ కంపెనీలలో వాటాలు., రూ. 53 లక్షల విలువైన ఎల్ఐసీ పెట్టుబడులు.

**ఆభరణాలు:** 225 గ్రాముల బంగారు ఆభరణాలు, విలువ రూ. 18 లక్షలు.135 గ్రాముల బంగారు ఆభరణాలు, విలువ రూ. 11 లక్షలు. (భర్త మనీష్ గుప్తాకు చెందినవి)

**రేఖా గుప్తా భర్త ఆదాయం :**ఇక రేఖా గుప్తా భర్త మనీష్ గుప్తా కొటక్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆండ్ బిజినెస్ లో ఏజన్సీ అసోసియేట్ గా పనిచేస్తున్నారు. అలాగే నికుంజ్ ఎంటర్ ప్రైజెస్ పేరిట వ్యాపారం కూడా చేస్తున్నారు. ఇతడు కూడా బాగానే సంపాదిస్తున్నాడు.
ఇన్ కమ్ ట్యాక్స్ కు సమర్పించిన సమాచారం ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఇతడు రూ.97.33 లక్షలు సంపాదించాడు. అంటే మనీష్ గుప్తా ఏడాది ఆదాయం దాదాపు కోటి రూపాయలుఉ ందన్నమాట. రేఖా గుప్తా ఆదాయం కంటే ఇది చాలా ఎక్కువనే చెప్పాలి.

సూర్య స్పోర్ట్స్



## ఇలా ఆడితే కష్టమే: అక్తర్



ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్థాన్ పూర్తిగా నిరాశపర్చిందని ఆ దేశ మాజీ పేసర్ షోయబ్ అక్తర్ మండిపడ్డాడు. ప్రపంచమంతా ఒకలాంటి క్రికెట్ ఆడుతుంటే.. పాక్ పూర్తిగా విభిన్నమైన ఆటతీరును ప్రదర్శించిందని ఎద్దేవా చేశాడు. అసలు జట్టు ఎంపికే ఘోరంగా ఉందని అభిప్రాయపడ్డాడు. ఒక్క ఇంపాక్ట్ ప్లేయర్ కూడా లేడని విమర్శించాడు.

"మీరంతా మ్యాచ్ను చూశారుగా.. నాలానే నిరాశ చెందుంటారు. మిగిలిన ప్రపంచంతో పోలిస్తే.. పాక్ పూర్తిగా భిన్నమైన క్రికెట్ను ఆడింది. జట్టులో ఒక్క ఇంపాక్ట్ ప్లేయర్ కూడా దీనిలో లేరు. స్ట్రైక్ రేట్ చాలా నిదానంగా ఉంది. బంతికో పరుగుకూడా చేయలేకపోయారు. అంతేకాదు.. చాలా ఉదారంగా పరుగులు ఇచ్చాం. మిగిలిన జట్లలో ఆరు లేదా ఏడుగురు బౌలర్లుంటే.. పాక్లో మాత్రం నలుగురే ఉన్నారు. ఈ ఆరంభం నిరాశపర్చింది" అని అక్తర్ పేర్కొన్నాడు.

"పాకిస్థాన్ ఇప్పుడు భారత్ ఎదుట చావో రేవో అన్న పరిస్థితిలోకి జారుకొంది. ఆ జట్టు చాలా బలంగా.. దుర్భేద్యంగా ఉంది. పాక్కు నేను బెస్టాఫ్ లక్ చెబుతున్నాను. భారత్ దూకుడుగా ఆడి ఈ మ్యాచ్ను గెలిచేందుకు యత్నిస్తుంది. మీరు కూడా దూకుడుగా ఆడటం మినహా మరో ఆప్షన్ లేదు. ఇప్పటిలాగా మాత్రం కాదు. పరిస్థితి చాలా కష్టంగా కనిపిస్తోంది" అని అక్తర్ వ్యాఖ్యానించాడు.

## అటు 11వేల పరుగులు, ఇటు 200వికెట్లు

### రోహిత్, షమీ అరుదైన రికార్డులు!



ఛాంపియన్స్ ట్రోఫీలో బంగ్లాతో జరుగుతున్న మొదటి మ్యాచ్లో భారత్ ఆధిపత్యం కొనసాగుతోంది. మహ్మద్ షమీ ఐదు వికెట్లతో విజృంభించడంతో బంగ్లాదేశ్ 228 పరుగులకే ఆలౌట్ అయింది. ఛేజింగ్లో రోహిత్ తన పవర్ హిట్టింగ్తో మరో సారి అలరించాడు. 36 బంతుల్లో 41 పరుగులు చేసి వెనుదిరిగాడు. ఈ క్రమంలో ఇద్దరు ప్లేయర్లు అరుదైన రికార్డులు అందుకున్నారు.

**రోహిత్ 11,000 పరుగులు..** వన్డేల్లో రోహిత్ 11,000 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. ఈ రికార్డు అందుకున్న నాలుగో భారత ఆటగాడిగా నిలిచాడు. ఓవరాల్గా ఈ ఘనత అందుకున్న పదో బ్యాటర్. 270 మ్యాచ్లు, 261వ ఇన్నింగ్స్లో రోహిత్ 11 వేల మార్కు దాటాడు. అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన ఆటగాడిగా నిలిచాడు. 222 ఇన్నింగ్స్లతో విరాట్ కోహ్లీ మాత్రమే అతడి కంటే ముందున్నాడు.రోహిత్ భారత్ తరఫున వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో గంగూలీ (11,363 పరుగులు)కి సమీపంలో ఉన్నాడు. అతడికి అధిగమిస్తే మూడో స్థానానికి చేరుతాడు. అదే విధంగా రోహిత్ వన్డేల్లో అత్యధిక సిక్సులు బాదిన జాబితాలో రెండో స్థానంలో (338 సిక్సులు) ఉన్నాడు. టాప్ ప్లేస్లో ఉన్న పాకిస్థాన్ ఆటగాడు షాహిద్ అఫ్రిది (351)ని త్వరలో అధిగమించే అవకాశం ఉంది.

**వన్డేల్లో 200 వికెట్లు సాధించిన షమీ** బంగ్లాపై షమీ (5/53)తో చెలరేగాడు. ఈ మ్యాచ్లో ఒక ప్రత్యేక మైలురాయిని చేరుకున్నాడు. వేగంగా 200 వన్డే వికెట్లు తీసిన భారత బౌలర్గా రికార్డు క్రియేట్ చేశాడు. మొత్తంగా ఈ ఫీట్ సాధించిన రెండో వేగవంతమైన బౌలర్గా నిలిచాడు. కేవలం 104వ మ్యాచుల్లో ఈ ఘనతను సాధించాడు. 133 మ్యాచుల్లో ఈ రికార్డు అందుకున్న భారత మాజీ పేసర్ అజిత్ అగార్కర్ను అధిగమించాడు. ఓవరాల్గా మిచెల్ స్టార్క్ (102) షమీ కంటే ముందున్నాడు. ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్గా రికార్డు క్రియేట్ చేశాడు. తన ఖాతాలో 60 వికెట్లు వేసుకున్నాడు. అతడి తర్వాత జహీర్ ఖాన్ (59), జవగల్ శ్రీనాథ్ (47) ఉన్నారు.

## పాకిస్థాన్ కు మరో దెబ్బ..

### ఈసారి పెనాల్టీ రూపంలో!



ఛాంపియన్స్ ట్రోఫీ కి ఆతిథ్యం ఇస్తున్నప్పటికీ పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు మాత్రం ఏదీ కలిసిరావడం లేదు. డిఫెండింగ్ ఛాంపియన్గా బరిలోకి దిగిన మొదటి మ్యాచ్లోనే ఘోర పరాభవం ఎదురైంది. న్యూజిలాండ్ అన్ని విభాగాల్లో ఆధిపత్యం ప్రదర్శించి విజయం సాధించింది. దీంతో పాక్ (-1.200) నెట్ రన్రేట్ కూడా మైనస్లోకి వెళ్లిపోయింది. మరోవైపు ఆ జట్టు ఓపెనర్ ఫకర్ జమాన్ గాయం కారణంగా టోర్నీకే దూరమైన పరిస్థితి ఎదురైంది. ఇప్పుడు మరో షాక్ తగిలింది. అయితే, ఇది జరిమానా రూపంలో కావడం గమనార్హం. స్లో ఓవర్రేట్ కారణంగా మ్యాచ్ ఫీజులో 5 శాతం జరిమానా విధిస్తూ మ్యాచ్ రిఫరీ నిర్ణయం తీసుకున్నాడు. కివీస్తో మ్యాచ్లో నిర్దిష్ట సమయానికి ఒక ఓవర్ తక్కువగా వేసినట్లు తేలింది. అయితే, పొరపాటును పాక్ కెప్టెన్ రిజ్వాన్ అంగీకరించాడని.. మరే ఇతర విచారణ అవసరం లేదని రిఫరీ వెల్లడించాడు. ఇదే తప్పిదం పునరావృతమైతే మాత్రం కెప్టెన్పై మ్యాచ్ నిషేధం పడే ప్రమాదమూ లేకపోలేదు.

**పాక్ సెలక్షన్పై వసీమ్ అక్రమ్ విమర్శలు :** తొలి మ్యాచ్లో ఓడిపోవడంతో పాక్ జట్టుపై మాజీల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. "జట్టును అత్యంత దారుణంగా నిందించాలంటే నేను ఆ పని చేయగలను. కానీ, మన సంప్రదాయ ప్రకారం 'వీళ్లంతా మన పిల్లలే. కాబట్టి విమర్శించకూడదు' అనే ఉద్దేశంలో ఉంటాం. ఇప్పుడు జట్టులో ఉన్నవారంతా బెస్ట్ ప్లేయర్స్ అని అనుకుంటున్నా. ఒకవేళ వీరికంటే అత్యుత్తమంగా ఎవరైనా ఉన్నా సరే వారిని ఎంపిక చేయాల్సిందే. కానీ, అలా జరగడం లేదేమో! ఇక్కడ మాత్రం రిఫరెన్స్లతో నెట్టుకొస్తున్నారని అంతా అనుకుంటున్నారు. అంతర్జాతీయ స్థాయిలో అది వర్కౌట్ కాదు. పాకిస్థాన్ ప్రజలకు వివరించి చెప్పడం చాలా కష్టం" అని అక్రమ్ వ్యాఖ్యానించాడు.

**భారత్తోనే తదుపరి మ్యాచ్ :** గ్రూప్ స్టేజ్లో ఒక్కో జట్టు మూడేసి మ్యాచ్లను ఆడతాయి. అన్నీ గెలిస్తే ఎలాంటి ఆటంకాలు లేకుండా సెమీస్కు చేరుకోవడం సులువుతుంది. ఇప్పటికే తొలి మ్యాచ్ను ఓడిన పాక్కు మాత్రం మిగతా మ్యాచుల్లో తప్పక గెలవాల్సిన పరిస్థితి. భారత్తో ఫిబ్రవరి 23న, బంగ్లాదేశ్తో ఫిబ్రవరి 27న పాక్ ఆడాలి. ఈ రెండింట్లో గెలిచినా సెమీస్కు చేరతామనే నమ్మకం లేదు. మిగతా జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. దుబాయ్ వేదికగా వచ్చే ఆదివారం భారత్తో జరగనున్న పోరులో ఓడితే మాత్రం ఇంటిముఖం పట్టినట్లే. అప్పుడు గ్రూప్ స్టేజ్ నుంచి టీమ్ఇండియా, న్యూజిలాండ్ సెమీఫైనల్కు దూసుకుపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.




## గిల్ డేంజర్ సెంచరీ

### బంగ్లాదేశ్ జట్టు పై ఏకంగా ఆరు వికెట్ల తేడాతో.. విజయం

### ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ భోణీ..!



ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నమెంట్ లో భాగంగా ఇవాళ.. జరిగిన మ్యాచ్ లో టీమిండియా గ్రాండ్ విక్టరీ కొట్టింది. టీమిండియా ఓపెనర్ గిల్.. సూపర్ సెంచరీ చేయడంతో%ొ% రోహిత్ సేన విజయం సాధించింది. బంగ్లాదేశ్ జట్టు పైన ఏకంగా ఆరు వికెట్ల తేడాతో.. విజయం సాధించింది టీమిండియా. 229 పరుగుల లక్ష్యాన్ని.. కేవలం 46.3 ఓవర్ల లోనే నాలుగు వికెట్లు కోల్పోయి%ొ% చేదించింది టీమిండియా. టీం ఇండియా టాప్ ఆర్డర్ బ్యాటర్లు.. అలాగే మిడిల్ ఆర్డర్ ఆటగాళ్లు రాణించడంతో.. అవలీలగా టీం ఇండియా గ్రాండ్ విక్టరీ కొట్టింది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నమెంట్లో.. ఈ దెబ్బకు%ొ%బోణి కొట్టింది టీం ఇండియా.

ఇక మ్యాచ్ వివరాలు లోకి వెళితే%ొ% టాస్ గెలిచిన బంగ్లాదేశ్ జట్టు%ొ% మొదట బ్యాటింగ్ చేసింది. ఈ తరుణంలోనే 49.4 ఓవర్లు ఆడిన బంగ్లాదేశ్%ొ% ఏకంగా 228 పరుగులు చేసింది. అయితే%ొ% తో టాప్ ఆర్డర్ అలాగే టేలెండర్లు విఫలము కావడంతో%ొ% 228 పరుగులకే కుప్పకూలింది బంగ్లాదేశ్. కానీ.. బంగ్లాదేశ్ మిడిల్ ఆర్డర్ ఆటగాడు తౌహీద్ ఒక్కడు అద్భుతంగా ఆడి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 118 బంతుల్లోనే సెంచరీ చేసుకున్న ఇతను%ొ% జట్టును ఆదుకున్నాడు. 84 స్ట్రైక్ రేట్ తో ఆరు బౌండరీలు బాదిన తౌహీద్ రెండు సిక్సర్లు కూడా బాదాడు. ఓపెనర్ హసన్ ఒక్కడు 25 పరుగులు చేసి రాణించాడు. ఇందులో నాలుగు బౌండర్లు ఉన్నాయి. ఆ తర్వాత వచ్చిన సౌమ్య సర్కార్, బంగ్లాదేశ్ టీం కెప్టెన్ శాంటో ఇద్దరు కూడా డకౌట్ అయ్యారు. ఈ ఇద్దరు ఆటగాళ్లను మహమ్మద్ షమీ అలాగే హర్షిత్ రానా తీయడం జరిగింది. ఆ తర్వాత వచ్చిన హసన్ మిరాజ్ కూడా దారుణంగా విఫలమై షమీకి వికెట్ ఇచ్చాడు.

ఈ మ్యాచ్ లో హాసన్ మిరాజ్ కేవలం ఐదు పరుగులు మాత్రమే చేశాడు. అద్భుతంగా రాణిస్తాడనుకున్న ముస్తఫిర్ రహీం కూడా డకౌట్ అయ్యాడు. ఇక టేలండర్లు%ొ% అత్యంత దారుణంగా విఫలమయ్యారు. టీమిండియా బౌలర్లలో%ొ% అందరూ అద్భుతంగా రాణించారు. ముఖ్యంగా మహమ్మద్ షమీ మళ్లీ ఫామ్ లోకి వచ్చాడు. ఐసీసీ టోర్నమెంట్ అంటే రెచ్చిపోతున్న మహమ్మద్ షమీ%ొ% ఇవాల్టి మ్యాచ్లో 53 పరుగులు ఇచ్చే ఐదు వికెట్లు పడగొట్టాడు.

**రోహిత్ దూకుడు..** ఇంగ్లండ్పై సెంచరీ సాధించి దూకుడు మీదున్న కెప్టెన్ రోహిత్ శర్మ (41) అదే ఆటతీరును ఇక్కడా ప్రదర్శించాడు. తొలి వికెట్కు మరో ఓపెనర్ గిల్తో కలిసి 10 ఓవర్లలోపే 69 పరుగులు జోడించాడు. రోహిత్ ఔటైన తర్వాత క్రీజ్లోకి వచ్చిన విరాట్ (22) కాస్త ఆచితూచి ఆడాడు. షాట్లు కొట్టకుండా సింగిల్స్కు పరిమితమయ్యాడు. స్పిన్నర్ రిషద్ బౌలింగ్లోనే కోహ్లీ వికెట్ ఇచ్చేశాడు. శ్రేయస్ అయ్యర్ (15) కాసేపు చూడచక్కని ఆటతీరు ప్రదర్శించాడు. అయితే, ఎక్కువ సమయం క్రీజ్లో ఉండలేదు. ఇంగ్లండ్తో సిరీస్లో ఐదో స్థానంలో ఆకట్టుకున్న అక్షర్ పటేల్ (8) ఈసారి తేలిపోయాడు. మరోవైపు వికెట్లు పడుతున్నా సరే ఏకాగ్రతను కోల్పోకుండా శుభ్మన్ గిల్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. కేఎల్ రాహుల్ (40లి)తో కలిసి జట్టును గెలిపించాడు. ఈ క్రమంలో కేఎల్కు అదృష్టం కూడా కలిసొచ్చింది. చేతిలో పడిన క్యాచ్ను బంగ్లా ఫీల్డర్ చేజార్చాడు. స్పిన్నర్లు ప్రభావం చూపించడంతో భారత బ్యాటర్లు ఆచితూచి ఆడి పరుగులు రాబట్టారు. కేఎల్ - గిల్ ఐదో వికెట్కు 87 పరుగులు జోడించి జట్టును గెలిపించారు.

**ఆ క్యాచ్ మిస్ చేయకపోతే..** బంగ్లాదేశ్ 35/5 స్కోరుతో ఉన్నప్పుడు అక్షర్ పటేల్ బౌలింగ్లో జకేర్ అలీ (68) ఇచ్చిన క్యాచ్ను స్లిప్లో కెప్టెన్ రోహిత్ వదిలేశాడు. అక్షర్ పటేల్ హ్యాట్రిక్ కూడా మిస్ అయిపోయింది. అక్కడ్నుంచే బంగ్లా ఇన్నింగ్స్ ముందుకు సాగింది. జకేర్తో కలిసి సెంచరీ హీరో తౌహిద్ హృదోయ్ (100) ఇన్నింగ్స్ను నడిపించాడు. వీరిద్దరూ ఆరో వికెట్కు 154 పరుగులు జోడించారు. జకేర్ ఔటైనా సరే తౌహిద్ మాత్రం చివరి వికెట్గా వెనుదిరిగి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించాడు. ఒకవేళ జకేర్ ఇచ్చిన క్యాచ్ను అందుకొని ఉంటే భారత్ ఎదుట ఆమాత్రం లక్ష్యం కూడా ఉండేది కాదు. టీమ్ఇండియా కూడా ఇంత కష్టపడాల్సిన అవసరం లేకుండా పోయేది. అయితే, భారత సీనియర్ పేసర్ షమీ (5/53) మరోసారి ఐసీసీ టోర్నీలో సత్తా చాటాడు. ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. అతడితోపాటు హర్షిత్ 3, అక్షర్ పటేల్ 2 వికెట్లు తీశారు

హర్షిత్ రానా కూడా 7 ఓవర్లకు పైగా వేసి 31 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టడం జరిగింది. దీంతో%ొ% టీమిండియాలో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు హర్షిత్ రానా. గంభీర్ ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆ రాణిస్తున్నాడు. ఇక అనంతరం చేజింగ్కు దిగిన టీమిండియా 46.3 ఓవర్లలోనే నాలుగు వికెట్లు నష్టపోయి లక్ష్యాన్ని ఛేదించింది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ 41 పరుగులు చేసి దుమ్ము లేపాడు. ఆ తర్వాత గిల్%ొ% 129 బంతుల్లో 101 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. ఇందులో తొమ్మిది బౌండరీలు రెండు సిక్సర్లు ఉన్నాయి. విరాట్ కోహ్లీ 22 పరుగులు చేసి మరోసారి నిరాశపరిచాడు. అలాగే శ్రేయస్ అయ్యర్ 15 పరుగులతో.. సరిపెట్టుకున్నాడు. కానీ ఇవాళ టీమిడియా వికెట్ కీపర్ కె ఎల్ రాహుల్.. 41 పరుగులతో దుమ్ము లేపాడు. మ్యాచ్ ను చివరి వరకు తీసుకువెళ్లాడు. దింతో చాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నమెంట్ లో.. టీమిండియా మొదటి విజయాన్ని నమోదు చేసుకుంది. ఫిబ్రవరి 23 అంటే ఆదివారం రోజున పాకిస్తాన్ తో తలపడుతుంది టీమిండియా.





## టీమ్ ఇండియాతో మ్యాచ్.. పాకిస్తాన్‌కి బిగ్ షాక్

: ప్రతిష్టాత్మక ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా భారత్ నేడు తన తొలి మ్యాచ్ ని బంగ్లాదేశ్ తో ఆడుతోంది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన బంగ్లాదేశ్ మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే ఈ ఆరంభ మ్యాచ్ లోనే బంగ్లాకి ఎదురు దెబ్బ తగిలింది. బంగ్లాదేశ్ బ్యాటర్లు పెద్దగా రాణించలేకపోయారు. బంగ్లాదేశ్ 49.4 ఓవర్ల వద్ద 228 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యింది.

ఇదిలా ఉంటే.. క్రీడాభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారత్ %-% పాకిస్తాన్ మ్యాచ్ ఆదివారం రోజు దుబాయ్ వేదికగా జరగబోతున్న విషయం తెలిసిందే. ఈ కీలక మ్యాచ్ కి ముందు పాకిస్తాన్ జట్టుకు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు కీలక ప్లేయర్ ఫకర్ జమాన్ జట్టు నుండి దూరం అయినట్లు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు టపిసిబిఊ పేర్కొంది. ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా తొలి మ్యాచ్ లో న్యూజిలాండ్ %-% పాకిస్తాన్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న పాకిస్తాన్ జట్టుకి మొదటి ఓవర్ లోనే షాక్ తగిలింది.

ఫీల్డింగ్ చేస్తూ పాకిస్తాన్ ఓపెనర్ ఫకర్ జమాన్ గాయపడ్డాడు. దీంతో వెంటనే అతడు మైదానం వీడాడు. అతడి స్థానంలో కమ్రాన్ గులామ్ ని సబిస్టిట్యూడ్ గా ఫీల్డింగ్ కి దించారు. కానీ ఆ తర్వాత మళ్లీ బ్యాటింగ్ కి దిగాడు. రెగ్యులర్ ఓపెనింగ్ స్థానంలో కాకుండా నాలుగవ స్థానంలో బరిలోకి దిగాడు. అయితే బ్యాటింగ్ చేస్తున్న సమయంలో చాలా ఇబ్బంది పడుతూనే ఆడాడు. 41 బంతులు ఆడిన ఫకర్ జమాన్ నాలుగు ఫోర్ల సాయంతో 24 పరుగులు చేశాడు.

అయితే తాజాగా ఫకర్ గాయంపై స్పందించింది పాకిస్తాన్ క్రికెట్ బోర్డు. " ఫకర్ జమాన్ కండరాలు బెనకడంతో ఇబ్బంది పడ్డాడు. అతడిని వైద్య బృందం పరిశీలించింది. ఫకర్ జమాన్ కి ప్రస్తుతం పూర్తి విశ్రాంతి అవసరం. ఈ నేపథ్యంలో అతడు దుబాయ్ కి వెళ్లడం లేదు". అని తెలిపింది. అయితే ఫకర్ జమాన్ స్థానంలో ఇమామ్ ఉల్ హక్ ని జట్టులోకి తీసుకుంటారని సమాచారం ఫిబ్రవరి 23 వ తేదీన భారత్ తో జరగబోయే కీలకమైన మ్యాచ్ కి అతడు దూరం కావడం పాకిస్తాన్ జట్టుకు పెద్ద ఎదురుదెబ్బగానే చెప్పవచ్చు. కాగా భారత్ ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ



2025 లోని తన మ్యాచ్ లు అన్నింటినీ దుబాయిలో ఆడుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదివారం రోజున భారత్ తో మ్యాచ్ కోసం కరాచీ నుండి నేడు పాకిస్తాన్ జట్టు దుబాయ్ కి బయలుదేరి వెళ్ళింది.

ఈ బృందంలో గాయపడ్డ ఫకర్ జమాన్ లేడు. దీంతో రెగ్యులర్ ఓపెనర్ ని పాకిస్తాన్ జట్టు కోల్పోయింది. ఇప్పటికే తొలి మ్యాచ్ లో ఓడిపోయిన పాకిస్తాన్ జట్టుకి ఇప్పుడు ఓపెనర్ దూరం కోలుకోలేని దెబ్బ. ఇక తొలి మ్యాచ్ లో ఓటమితో.. ఈ ఛాంపియన్స్ ట్రోఫిలో పాకిస్తాన్ సెమీస్ చేరాలంటే భారత్ తో సహా బాంగ్లాదేశ్ తో జరిగే అన్ని మ్యాచ్ లలో పాకిస్తాన్ విజయాలు సాదించాల్సి ఉంది.

# ఆడియన్స్ అందరికీ అనెక్ట్ అయ్యే 'బాపు'

వెర్సటైల్ యాక్టర్ బ్రహ్మాజీ లీడ్ రోల్‌లో ఒకరిగా ఆమని, బలగం సుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఏగుర్ల, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్న డార్క్ కామెడీ-డ్రామా 'బాపు'. ఈ చిత్రానికి దయా దర్శకత్వం వహిస్తున్నారు. కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అథీరా ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై రాజు, సిహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఫెబ్రవరి 21న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా బ్రహ్మాజీ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.



**బాపు జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది ?**

డైరెక్టర్ దయ రెండేళ్ళ క్రితం కథ చెప్పారు. పాయింట్ చాలా కొత్తగా వుంది. క్యారెక్టర్ కూడా డిఫరెంట్‌గా వుంది. ఒరిజినల్‌గా కనిపించే అవకాశం ఇచ్చే స్క్రిప్ట్. అయితే దీనికి బడ్జెట్ లేదు. ఎలా చేద్దామని అనే చర్చ జరుగుతున్నప్పుడు..నాకు రెమ్యునరేషన్ వద్దు. లాభాలు వస్తే కొంత మనీ ఇమ్మని చెప్పి అలా స్టార్ట్ చేశాం. తర్వాత అందరూ తగ్గించి చేయడం, లొకేషన్ లో కార్వాన్ లేకుండా అదే ఊర్లో ఉంటూ అక్కడే సర్దుకు పోవడంతో ఇది చేయగలిగాం. కథపై ఇష్టం నమ్మకంతోనే ఇది సాధ్యపడింది. కథలో నచ్చిన ఎలిమెంట్ ఏమిటి ?

చాలా యూనిక్ కాన్సెప్ట్. రైతులు ఆత్మహత్య చేసుకుంటే ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుంది. అలా నా క్యారెక్టర్ సూసైడ్ కి ట్రై చేసినప్పుడు ఏమౌతుందనేది సినిమాలో చూడాలి.

**ఆమని క్యారెక్టర్ గురించి ?**

ఆమని చాలా నేచురల్ యాక్టర్. చాలా మంచి సినిమాలు చేసిన మంచి ఆర్టిస్ట్. ఆమెతో కలసి వర్క్ చేయడం మంచి ఎక్స్ పీరియన్స్. ఇందులో ఆమని క్యారెక్టర్ స్ట్రాంగ్ గా వుంటుంది.

**ఫైనల్ కాపీ చుసినప్పుడు ఏమనిపించింది ?**

సినిమా చాలా బావుంది. ఇప్పుడు చిన్న సినిమాలకి ఓటీటీ అవ్వడం లేదు. మా అదృష్టం .. ఈ సినిమాని హాట్ స్టార్ వాళ్ళు తీసుకున్నారు. థియేటర్ ఆడియన్స్ ఖచ్చితంగా కనెక్ట్ అవుతారు.

**బలగం సుధాకర్ రెడ్డి క్యారెక్టర్ గురించి ?**

ఆయనదే టైటిల్ రోల్. కథలో ఆయనే మెయిన్. ఆ క్యారెక్టర్ తో ఆడియన్స్ చాలా కనెక్ట్ అవుతారు.

**ఈ సినిమాకి అవార్డులు ఆశిస్తున్నారా ?**

అవార్డులు గురించి ఆలోచన లేదు. మంచి సినిమా చేయాలనేది మా ప్రయత్నం. అవార్డ్స్ వస్తే హ్యాపీ.

**సినిమాకి ఇండస్ట్రీ నుంచి ఎలాంటి సపోర్ట్ వుంది ?**

ఈ సినిమాకి ఇండస్ట్రీలో వున్నవారంతా హెల్ప్ చేశారు. రానా ఫస్ట్ లుక్ రిలీజ్. ట్రైలర్ లాంచ్‌కి అప్పటికప్పుడు పిలిచినా వచ్చారు. ఆయన ఇలాంటి చిన్న సినిమాలకి చాలా సపోర్ట్ ఇస్తారు. రష్మిక టీజర్ రిలీజ్ చేసింది. మొన్న ఈవెంట్ కి అందరూ పిలవగానే వచ్చారు. అందరి సహకరంతో ఈ సినిమా జనాల్లోకి వెళ్ళగలుగుతుంది.

**డైరెక్టర్ దయ గరించి ?**

దయ చాలా మొండి డైరెక్టర్. విన్నట్లు నటిస్తాడు కానీ వినడు. ఆయనకి అనిపించింది చేస్తాడు.(నవ్వుతూ) తనలో చాలా క్లారిటీ వుంది. డైరెక్షన్ మీద పట్టుంది. చాలా నాలెడ్జ్ వున్న పర్సన్.

# రా రాజా రిలీజ్ డేట్ పోస్టర్





శ్రీమతి పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి.శివ ప్రసాద్ తెరకెక్కించిన చిత్రం 'రా రాజా'. ఆర్టిస్టుల్ని చూపించకుండా కేవలం కథ, కథనాల మీదే నడిచే సినిమా ఇది. అసలు మొహాలు చూపించకుండా సినిమాను తీయడం అనేది మామూలు సాహసం కాదు. ఇలాంటి అద్భుతమైన ప్రయోగం చేసి మెప్పించేందుకు రెడీ అయింది 'రా రాజా' టీం. ఈ చిత్రానికి బూర్లే హరి ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కిట్టు లైన్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా రిలీజ్ చేసిన ఈ ట్రైలర్‌ను తమ్మారెడ్డి భరద్వాజ్ వీక్షించి అభినందించారు. అనంతరం రిలీజ్ డేట్ పోస్టర్‌ను కూడా రిలీజ్ చేశారు. తమ్మారెడ్డి భరద్వాజ్ మాట్లాడుతూ.. 'రా రాజా మూవీ టైటిల్‌ను గమనిస్తే ఏదో ప్రేమ కథలా అనిపిస్తుంది. కానీ ఈ చిత్రంలో ఓ మొహం కూడా కనిపించదు. అసలు మొహాలు చూపించకుండా సినిమా తీసి దర్శకుడు శివ ప్రసాద్ ధైర్యం చేశాడు. డ్యూయెల్ అని స్పీల్ బర్గ్ తీసిన చిత్రంలోనూ మొహం కనిపించదు. అలానే ఈ చిత్రంలోనూ మొహాలు కనిపించవని అంటున్నారు. ఇది చాలా పెద్ద ప్రయోగం. ఇది కనుక సక్సెస్ అయితే ఇండస్ట్రీ మొత్తం మారిపోతుంది. అసలు హీరోలు, స్టార్లతో పని లేకుండా అద్భుతమైన చిత్రాలు, ప్రయోగాలు చేయొచ్చని అంతా ముందుకు వస్తారు. హీరో హీరోయిన్ల కోసం సినిమాలకు వస్తుంటారు. కానీ ఇందులో మొహాలు కూడా కనిపించవు. కథే ముందుకు వెళ్తుంటుంది. ఇది అద్భుతమైన ఐడియా. ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది.

# అబద్ధమేవ జయతే ఫస్ట్ లుక్

ది అదర్ స్టోరీ ఆఫ్ అబద్ధమేవ జయతే ఫస్ట్ లుక్‌ని యంగ్ హీరో మహేంద్రన్ ఆవిష్కరించారు. ఎక్కువగా కొత్త నటీనటులతో సినిమాను రూపొందించినందుకు టీమ్‌ను అభినందించారు వారు చేసిన కృషిని ప్రశంసించారు. సినిమా ఫస్ట్‌లుక్ కాన్సెప్ట్ ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయని, పెద్ద స్క్రీన్‌పై చూసేందుకు తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తెలిపారు. మాస్టర్ వికాస్, విజయ్ కృష్ణ, మాస్టర్ భాను, అరుణ్, మయనద్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటించిన చలన చిత్రం అబద్ధమేవ జయతే. కె. కార్తికేయన్ సంతోష్ రచన దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పవర్‌ఫుల్‌ఫిల్మ్ ఫ్యాక్టరీ నిర్మించింది. వికాస్ చిక్బలాపూర్ సినిమాటోగ్రాఫర్, పవన్ మ్యూజిక్ డైరెక్టర్, షాడో ఎడిటర్. ఈ చిత్రం స్త్రీలు ఎదుర్కొనే ప్రసవానంతర సమస్యలు మరియు గర్భం విఫలమైన తర్వాత వారికి సరైన చికిత్స చేయకపోతే దాని పర్యవసానాలను వివరిస్తుంది. యంగ్ భాస్కర్ పాత్రలో నటించిన మాస్టర్ వికాస్ చిన్న వయస్సులో అలాంటి సున్నితమైన పాత్రను నిర్వహించడంలో అద్భుతమైన నటనను ప్రదర్శించాడు. భాస్కర్ తల్లిగా నటించిన విజయ కృష్ణ, ప్రసవానంతర పరిణామాలను చిత్రించడంలో అద్భుతంగా నటించారు. మాస్టర్ భాను, యంగ్ రాజుగా, తన చర్యలతో డ్రామాకి కామిక్ టచ్ జోడించాడు.



# రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ యాక్షన్ ఎపిసోడ్‌లో 'ఎన్టీఆర్ నీల్'




మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కె.జి.యఫ్ సిరీస్, సలార్ వంటి చిత్రాలతో బ్లాక్ బస్టర్స్ సాధించిన సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ ఇప్పుడు ఎన్టీఆర్ వంటి మాస్ హీరోతో చేతులు కలిపిన సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ నీల్ పేరుతో గత ఏడాదిలో పూజా కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ మూవీపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ఇద్దరు మాస్ ఇమేజ్ ఉన్న స్టార్స్ కాంబోలో రాబోతున్న ఈ మూవీ కోసం అందరూ ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ గురువారం నుంచి రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రారంభమైంది. అందరూ ఆశ్చర్య పోయేలా 3వేల మంది జూనియర్ ఆర్టిస్టులతో భారీ యాక్షన్ ఎపిసోడ్ చిత్రీకరణతో షూటింగ్ మొదలైంది. ఎన్టీఆర్ వచ్చే షెడ్యూల్ నుంచి షూటింగ్‌లో పాల్గొనబోతున్నారు. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తుందోనని అందరి కళ్లు ఇప్పుడు ఈ సినిమాపైనే ఉన్నాయి. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ భారీ పాన్ ఇండియా చిత్రం జనవరి 9, 2026లో ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ లెవల్లో విడుదలవుతుంది. ముందుగానే రిలీజ్ డేట్ అనౌన్స్ చేయటంతో అభిమానులతో పాటు సినీ ప్రేక్షకులు సైతం సినిమా షూటింగ్ ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అని ఎదురు చూడసాగారు. ఆ సమయం రానే వచ్చేసింది. రానున్న సంక్రాంతి థియేటర్స్‌కు ఈ చిత్రం సరికొత్త పండుగను తీసుకొస్తుందనటంలో సందేహం లేదు. డైరెక్టర్ ప్రశాంత్ నీల్ అంటే బ్లాక్ బస్టర్ చిత్రాలకు కేరాఫ్.. ఆయన ఇప్పుడు ఎన్టీఆర్‌తో తెరకెక్కిస్తోన్న చిత్రాన్ని సరికొత్త మాస్ విజన్‌తో ఆవిష్కరించనున్నారు. ఇప్పటి వరకు తారక్‌ను చూడనటువంటి మాస్ అవతార్‌లో ప్రెజంట్ చేయనున్నారు. దీంతో వీరిద్దరి క్రేజీ కాంబినేషన్ సరికొత్త బెంచ్ మార్క్‌ను క్రియేట్ చేస్తుందనటంలో సందేహం లేదు. ప్రెస్టీజియస్ బ్యానర్స్ మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ నిర్మాణంలో అన్‌కాంప్రమైజ్డ్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఆడియెన్స్‌కు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించనున్నారు.

# 'శివంగి' స్టన్నింగ్ ఫస్ట్ లుక్



ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రధాన పాత్రలలో దేవరాజ్ భరణిధరణ్ దర్శకత్వంలో ఫస్ట్ కాపీ మూవీస్ బ్యానర్ పై నరేష్ బాబు పి. నిర్మించిన పవర్ ఫుల్ విమెన్ సెంట్రిక్ ఫిల్మ్ శివంగి. జాన్ విజయ్, డాక్టర్ కోయ కిషోర్ కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని అనిల్ రావిపూడి లాంచ్ చేశారు. ఈ సినిమా ఎంత పవర్ ఫుల్, సెన్సేషనల్ కథతో వుండబోతోందో ఫస్ట్ లుక్ చూస్తే అర్థమౌతోంది. నల్లలుంగీ, చొక్కాతో కాళ్ళపై కళ్ళు వేసుకొని సోఫాలో డైనమిక్‌గా కూర్చున్న ఆనంది లుక్ స్టన్నింగ్ వుంది. విమెన్ సెంట్రిక్ సినిమాలలో శివంగి గ్రౌండ్ బ్రేకింగ్ కథ స్క్రీన్ ప్లే తో వుండబోతోంది. ఫస్ట్ లుక్ సినిమాపై చాలా క్యురియా సిటీని పెంచింది. ఈ చిత్రానికి ఎ.హెచ్. కాషిఫ్ - ఎబినేజర్ పాల్ మ్యూజిక్ అందిస్తున్నారు. భరణి కె ధరన్ డిఓపీ గా వర్క్ చేస్తున్నారు. రఘు కులకర్ణి ఆర్ట్ డైరెక్టర్. ఈ సినిమా పోస్ట్-ప్రొడక్షన్ చివరి దశకు చేరుకుంది. మార్చి 7న ఈ సినిమాని రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ తెలియజేశారు.

# థ్రిల్లింగ్ స్పైన్-చిల్లింగ్ ట్రైలర్ 'శబ్దం'

'వైశాలి'తో సూపర్‌హిట్‌ని అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్‌లు రెండోసారి మరో ఇంట్రస్టింగ్ సూపర్‌నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ 'శబ్దం' కోసం చేతులు కలిపారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. 'వెయ్యి గబ్బిలాలు చెవిలో అరుస్తున్నట్లు వుంటుంది డాక్టర్' అనే వాయిస్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం థ్రిల్లింగ్ స్పైన్-చిల్లింగ్ ఎలిమెంట్స్‌తో కట్టిపడేసింది. ట్రైలర్ ఆడియో



హాలోజినేషన్ కాన్సెప్ట్‌తో ఆడియన్స్‌కి సరికొత్త అనుభూతిని ఇచ్చింది. మేకర్స్ సూపర్ నేచురల్ థ్రిల్లర్‌ని చాలా డిఫరెంట్ ప్రజెంట్ చేశారు. ట్రైలర్ సీట్ ఎడ్జ్ ఎక్స్ పీరియన్స్ ని ఇచ్చింది. ఆది పినిశెట్టి పారానార్మల్ ఇన్వెస్టి గేటర్ క్యారెక్టర్‌లో తన ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకున్నారు. లక్ష్మీ మీనన్ క్యారెక్టర్ చాలా ఇంట్రస్టింగ్ గా వుంది. అరుణ్ బత్మనాభన్ అందించిన విజువల్స్ సినిమాలో లీనమయ్యేలా చేశాయి. ఎస్ థమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సస్పెన్స్‌ని మరింతగా పెంచుతుంది. జాతీయ అవార్డు గ్రహీత సాబు జోసెఫ్ ఎడిటింగ్ షార్ప్ గా వుంది. మనోజ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్. 'శబ్దం' ఫిబ్రవరి 28న ఆంధ్రాలో ఎన్ సినిమాస్, నైజాంలో మైత్రి డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదల కానుంది. టెర్రిఫిక్ ప్రిమైజ్, అద్భుతమైన పెర్ఫార్మెన్స్, హంటింగ్ ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి.

# విరాట్ కర్ణ హీరోగా 'నాగబంధం'

యంగ్ హీరో విరాట్ కర్ణ హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా మూవీ 'నాగబంధం'. ప్యాషనేట్ ఫిల్మ్ మేకర్ అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతోంది. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ మంచి బజ్ క్రియేట్ చేసింది.

ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ నానక్ రామ్ గూడ రామానాయుడు స్టూడియోలో జరుగుతోంది. హీరో విరాట్ కర్ణ, హీరోయిన్స్ నభా నటేష్, ఐశ్వర్య మీనన్‌పై ఓ గ్రాండ్ సాంగ్‌ని షూట్ చేస్తున్నారు. ఈ సాంగ్ కోసం ఓ భారీ సెట్ నిర్మించారు.

మ్యూజిక్ డైరెక్టర్ అభే ఓ బ్లాక్ బస్టర్ నెంబర్‌ను కంపోజ్ చేశారు. కాలభైరవ, అనురాగ్ కులకర్ణి, మంగ్లీ తమ ఎనర్జిటిక్ వోకల్స్ ఆలపించిన ఈ సాంగ్‌కి కాసర్ల శ్యామ్ అద్భుతమైన లిరిక్స్‌ని రాశారు.

కొరియోగ్రాఫర్ గణేశ్ ఆచార్య మాస్టర్ డ్యాన్స్ మూమెంట్స్ ఇందులో స్పెషల్ ఎట్రాక్షన్‌గా వుండబోతున్నాయి. మెస్మరైజింగ్ డ్యాన్స్ మూమెంట్స్‌తో ఈ సాంగ్ అలరించబోతోంది. 'ది సీక్రెట్ ట్రెజర్' అనే ట్యాగ్‌లైన్‌తో 'నాగబంధం' ఒక ఎపిక్ అడ్వెంచర్‌గా రూపుదిద్దుకుంటోంది. అభిషేక్ నామా కథ, స్క్రీన్‌ప్లే రెండింటికీ తనదైన విజన్‌ను తీసుకువస్తున్నారు. NIK స్టూడియోస్ ఆధ్వర్యంలో కిషోర్ అన్నపురెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని లక్ష్మీ ఐరా, దేవాన్ష్ నామా గర్వంగా సమర్పిస్తున్నారు.



ఈ చిత్రంలో విరాట్ కర్ణ హీరో, నభా నటేష్, ఐశ్వర్య మీనన్ హీరోయిన్స్, జగపతి బాబు, రిషభ్ సహానీ, జయప్రకాష్, జాన్ విజయ్, మురళీ శర్మ, అనసూయ, శరణ్య, ఈశ్వరిరావు, జాన్ కొక్కిన్, అంకిత్ కొయ్య, సోనియా సింగ్, మాథ్యూ వర్గీస్, జాసన్ షా, బి.ఎస్.అవినాష్, బేబి కియరా కీలక పాత్రల్లో నటించారు.

# "నిశ్శబ్ద" టైటిల్ లాంచ్



హారర్ జానర్‌లో రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించి షూటింగ్ పూర్తయ్యి ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. కథానుగుణంగా ఎక్కువ భాగం రాత్రి సమయంలో చిత్రీకరించడంతో సినిమా చాలా ఇంటెన్స్‌గా, రియలిస్టిక్‌గా ఉంటుందని టీమ్ పేర్కొంది. సినిమా గురించి మాట్లాడిన చిత్రబృందం %-%"ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించబోతోంది. కథ, టేకింగ్‌లో ఓ ప్రత్యేకత ఉంటుంది. ఫైనల్ అవుట్‌పుట్ చాలా అద్భుతంగా వచ్చింది" అని పేర్కొంది.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044